1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

## ఘనంగా ఉగాది పంచాంగం ఆవిష్కరణ



నవ తెలంగాణ -మహబూబ్‌నగర్

ఉమ్మడి జిల్లాలో ధూప, దీప నైవేద్య అర్చక సంఘాన్ని మరింతగా బలోపేతం చేద్దామని డీడీఎన్ఎస్ జిల్లాల ప్రతినిధులు అన్నారు.జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కళ్యాణ మండపంలో బుధవారం ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఉగాది పంచాంగాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హక్కుల సాధన కోసం ధూప దీప నైవేద్య అర్చక సంఘం సభ్యులు ఐక్యంగా ఉండాల్సిన అవసరముందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ధూప దీప నైవేద్య అర్చకుల సమస్యలు పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ధూప దీఎ నైవేద్య అర్చక సంఘం అధ్యక్షులు జి రవికుమార్, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు జంగం మహేష్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామి,గౌరవాధ్యక్షులునరసింహారావు,జయతీర్థ చార్యులు,మహిళా అధ్యక్షురాలు రామేశ్వరమ్మ, రాజ్ కుమార్, మల్లికార్జున్, నారాయణపేట జిల్లా కార్యదర్శి జోషి రామాచారి,, వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మీకాంతాచార్యులు, రవీందర్ రావు, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు రిజర్వేషన్లు కల్పించాకే డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టాలి

- బీసీ జాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూర్గుపల్లి కృష్ణ యాదవ్



నవతెలంగాణ - జడ్చర్ల

జడ్చర్ల పట్టణంలోని మండల విద్యావనరుల కేంద్రం ఆవరణలో బీసీ జాగృతి సేన ముఖ్య నాయకుల సమావేశంలో బీసీజాగృతి సేన రాష్ట్ర అధ్యక్షులు బూరుగుపల్లి కృష్ణ యాదవ్ మాట్లాడుతూ చట్ట సభలలో రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమకారులుమేధావులు,విద్యావంతులు శాబ్దాలుగా పోరాడుతున్నా కేంద్రంలో ఏరాజకీయపార్టీ అధికారంలో ఉన్నాపట్టించుకున్న పాపానపో లేదన్నారు. ప్రజాస్వామ్య దేశంలో మెజార్టీ ప్రజలకు,చట్ట సభలతోపాటు, విద్యా ఉద్యోగాలలో, రిజర్వేషన్లులేకపోవడం సామాజిక న్యాయ స్ఫూర్తికి గొడ్డలి పెట్టని ఆవేదన వ్యక్తంచేశారు.దేశంలో,పశుపక్ష్యాదులను, అడవిజంతువులను, లెక్కిస్తున్న కేంద్ర ప్రభుత్వం మెజార్టీ ప్రజలైన బీసీల జనాభా లెక్కలను చేపట్టక పోగా, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ కూడా నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. బడ్జెట్ కేటాయింపులో కూడా తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగా,సంపద సృష్టించే మర మనుషులుగా చూస్తున్నారు తప్ప , మనుషులుగా గుర్తించడం లేదని, వచ్చే పార్లమెంటు ఎన్నికల నాటికి పార్లమెంట్ స్థానాలను పెంచడానికి సిద్ధమవుతున్న మోడీ ప్రభుత్వం, త్వరలో చేపట్టబోయే దేశ జనాభా గణన లో బీసీ కులాల గణన చేపట్టి చట్టసభలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, బిల్లు ఆమోదించి జనాభా దామాషా నిష్పత్తిని, చట్టసభలతోపాటు, విద్యా, ఉద్యోగ ఆర్థిక, పారిశ్రామిక, సాంస్కృతిక, ప్రైవేటు రంగాలలో రిజర్వేషన్లు కల్పించిన తర్వాతే దేశంలో పార్లమెంటు స్థానాలతో పాటు, వివిధ రాష్ట్రాలలో అసెంబ్లీ స్థానాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో బీసీ జాగృతి సేన మండల అధ్యక్షులు బొల్లెమోని నిరంజన్, ప్రధాన కార్యదర్శి గొడుగు నర్సిములు, నియోజకవర్గం ప్రధానకార్యదర్శి లింగంపేట్ శేఖర్, సురభి విజయ్ కుమార్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాల్ పట్టణ అధ్యక్షులు శివరాములు,కట్టమురళి,ధర్మసమాజ్ పార్టీ నాయకులు రంగయ్య మహారాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి,వెంకటేష్, మండల కార్యదర్శి సురభిరఘు, శివశంకర్, శ్రీనివాసులు, రాజు పాల్గొన్నారు

## ఎమ్మెల్యే నిధులతో నీటి సమస్యకి పరిష్కారం



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

రాజాపూర్ మండలలోని తిరుమలాపూర్ గ్రామంలో తాగునీటి సమస్య ను పరిష్కరించుట కొసం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్‌రెడ్డి సొంత నిధులతో బోరువేయించి,ఎస్సీ కమ్యూనిటీ హాల్ దగ్గర భూమిపూజ నిర్వహిం చారు.బోరు బావిని ప్రారంభించారు.60 పిట్ల లోతు వరకే పుష్కలంగా నీరురావడంతో తిరుమలాపూర్ గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వైస్ జనరల్ సెక్రెటరీ చుక్క నరసింహులు, గ్రామ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్,మాజీ ఉపసర్పంచ్ రాజు,మాజీవార్డు సభ్యులు మేకల శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కోఆర్డీనేటర్ చింతకింది కృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వాహనదారుడు పై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

నవాబ్‌పట మండల కేంద్రంలో ఎదురుగా వచ్చి తమ వాహనానికి ఢీకొట్టిన వాహనదారుడిపై చర్యలు తీసుకోవాలని కారుకొండ గ్రామానికి చెందిన చాకలి విష్ణు బుధవారం పోలీసులను ఆశ్రయించాడు.ఈనెల 22వ తేదీన అందాజ మధ్యాహ్నం 3:30 సమయంలో చాకలి విష్ణు తన అన్న కొడుకు అయిన చాకలి చంద్రశేఖర్‌తో కలిసి స్వంత పనులు నిమిత్తం తన ద్విచక్ర వాహనం ఫ్యాషన్ ప్లస్ ఏపీ 22 ఎల్ 7035 గల వాహనంపై మహబూబ్‌నగర్ కు వెళుతుండగా ఎదురుగా వస్తున్న మరో వాహనదారుడు మోటార్ సైకిల్ నంబర్ హీరో హెచ్ఎఫ్ డీలక్స్ టిఎస్ 06 ఈఎం 0403 కల నంబర్ వాహన పై గుర్తుతెలియని వ్యక్తి తమకు టక్కరిచ్చారన్నారు. తన తమ్ముడైన చంద్రశేఖర్‌కు తీవ్ర రక్త గాయాలయ్యాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.గాయాలకు కారణమైన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారని ఎస్సై విక్రం తెలిపారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్

ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించాలని ఎంపీడీవో జయరాం నాయక్ అన్నారు. బుధవారం **నవాబుపేట** మండల పరిధిలోని కిష్టంపల్లి బంగరంపల్లి అగ్రహారం గ్రామాలలో చేస్తున్న ఉపాధి పనుల్లో భాగంగా ఉపాధి కూలీల పనితీరును ఏపీవో జ్యోతి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వననర్సరీలలో గ్రామాలల్లో నర్సరీలలో పెరిగే మొక్కలకు సకాలంలో నీటిని అందజేయాలని పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. వేసవి విడిది ఉద్దేశించి కూలీలు ఉదయం సమయంలోనే తమ పనులను పూర్తి చేసుకొని ఎండ ఎక్కువ రాకముందే వెళ్లాలని సూచించారు.పని వేళల్లో తాగునీరు టెంట్లు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు ఉన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



రాజాపూర్ మండల్ మల్లేపల్లి గ్రామం సోమ్లా తాండలో. పాత్లవత్ మహేష్ (26) ఆకస్మికంగా మరణించారు.ఈ విషయాన్ని తండా వాసులు ద్వారా లింగారెడ్డికి తెలిపారు. ఆయనే వెంటనే స్పందించి సంతాపం ప్రకటించి, అంత్యక్రియల ఖర్చుల కొసం 5000/-రూపాయలు అందించారు. ఈ కార్యక్రమంలో సతీష్ రాథోడ్,బాలు నాయక్,వినోద్‌నాయక్, భోజ్య నాయక్,రాములు,గోపాల్,శ్రీను దేవ్,తండా వాసులు పాల్గొన్నారు.

## పరీక్షకు భద్రతను పకడ్బందీగా నిర్వహించాలి : కలెక్టర్

నవతెలంగాణ- మిడ్జిల్



మిడ్జిల్ మండల కేంద్రంలోని చైతన్య భారతి హైస్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాలను బుధవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి తనిఖీ చేశారు. ఈ కేంద్రాలలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు,పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలు అన్నింటిని చీఫ్ సూపరింటిండెంట్‌ల ద్వారా అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద భద్రతను పకడ్బందీగా నిర్వహించాలన్నారు.ఎట్టి పరిస్థితులలో ఇతరులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించవద్దన్నారు. పరీక్ష కేంద్రంలోకి సెల్ ఫోన్లు అనుమతి లేదన్నారు..పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ కేంద్రాలు మూసి ఉంచాలని,పోలీస్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండి పరీక్షలు సవ్యంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తున్న నిర్వాహకులతో కలెక్టర్ మాట్లాడారు.విద్యార్థులకు నాణ్యమైన ఆకు కూరలు, కూరగాయలు,గుడ్లు మెనూ ప్రకారం అందించాలని ఉపాధ్యాయులను కు సూచించారు.

# ఆశావాహుల్లో ఆశలు

- మంత్రివర్గంలోకి వాకిట శ్రీహరి చేరే అవకాశం
- జూపల్లిని తప్పిస్తారని ఊపందుకున్న ప్రచారం
- ప్రభుత్వ చీఫ్‌విప్ కోసం పలువురి ఆశలు
- అదే జరిగితే మరొకరికి అవకాశం

**రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ దగ్గర పడుతున్న కొద్ది ఆశావాహుల్లో టెన్షన్ మొదలయ్యింది.ఉమ్మడి జిల్లా నుంచి ఒక మంత్రిగా మొదట జూపల్లి కృష్ణారావుకే అవకాశమిచ్చారు. ఆతర్వాత మరో బీసీ సమాజిక వర్గానికి చెందిన వారిలో ఒకరిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే చర్చజరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో రాజకీయంగా పలు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వారు సైతం ఉన్నారు. కొత్తగా మంత్రివర్గంలోకి మక్తల్ ఎమ్మెల్యేను తీసుకుంటారని తెలుస్తోంది.మంత్రి జూపల్లి కృష్ణారావును మంత్రివర్గం నుంచి తప్పిస్తారని సోషల్‌మీడియాలో చర్చ సాగుతోంది. అయితే జూపల్లిని తప్పించే సాహసం తెలంగాణ ప్రభుత్వం చేయకపోవచ్చు అని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రిపదవుల అనంతరం ప్రభుత్వ చీఫ్‌విప్‌తో పాటు పలు రకాల పదవుల నియామకం చేయాల్సింది. వీటిలో ఏదో ఒకటి అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ లేదా కల్వకుర్తి నుంచి గెలిచిన కసిరెడ్డి నారాయణరెడ్డికి ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. పండగ తర్వాత పదవుల పంపకాలు ఉంటాయని తెలియడంతో ఎమ్మెల్యేలు, మంత్రులు సీఎంను కలిసి తమకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు.**










నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 14 శాసన సభ్యులకుగాను 12 మంది కాంగ్రెస్, ఇద్దరు బీఆర్ఎస్ నుంచి గెలిచారు. గద్వాల నుంచి గెలిచిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీతో సఖ్యతగా ఉన్నారు. ఇందులో కొల్లాపూర్, కల్వకుర్తి, అచ్చంపేట, మహబూబ్‌నగర్ నుంచి గెలిచిన వారు గతంలో ఎమ్మెల్యేలుగా పోటీ చేసి గెలుపొందారు.ఇందులో జూపల్లి కృష్ణారావుకు మంత్రి పదవి అవకాశమిచ్చింది. మిగిలిన వారు మంత్రి పదవి లేదా ప్రభుత్వ చీఫ్‌విఫ్ వంటి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నారు. ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, వంశీకృష్ణలు పోటీ పడుతున్నారు.వీరితో పాటు మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి కుమారుడు రాజేశ్వర్‌రెడ్డి కావడంతో ఇతనికి కూడా ఏదో ఒక పదవిపై ఆశలు పెట్టుకున్నారు.సామాజిక సమతుల్యతను పాటించడానికి మక్తల్ ఎమ్మెల్యే వాటిక శ్రీహరిని మంత్రివర్గంలోకి తీసుకుంటారని తెలుస్తోంది. ఇప్పటికే కాంగ్రెస్ అదిష్టానం ఆమోదించినట్లు సమాచారం. వాకిట శ్రీహరి మక్తల్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి మీద17,525 ఓట్ల తేడాతో గెలుపొందారు.వాకిట శ్రీహరి 2021 నుంచి 2026 వరకు మక్తల్ గ్రామ సర్పంచుగా బాధ్యతలను నిర్వహించారు. 2014 నుంచి 18 వరకు జడ్పీటీసీగా 2014 నుంచి 2018 వరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. బీసీ సామాజిక రంగానికి చెందిన వాకిట శ్రీహరికి మంత్రి పదవి ఇస్తామని పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జరిగిన బహిరంగ సభలోనే సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు.తాజాగా కాంగ్ర కేంద్రనాయకత్వం వాకిట శ్రీహరికి మంత్రి పదవి బాధ్యతలు ఇస్తారని తెలియడంతో ఉమ్మడి జిల్లాలో ఆనందోత్సవాలతో ఉన్నారని తెలుస్తోంది.

### ఉగాదిలోపే మంత్రిగా బాధ్యతలు

జిల్లాలో మరో మంత్రి పదవి బాధ్యతను ఉగాదిలోగా ప్రకటించే అవకాశం ఉంది. వెనువెంటనే ప్రమాణ స్వీకారం చేస్తారని తెలుస్తోంది. ఇప్పటికే ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు దాటింది. వారం పది రోజులు అంటూ.. కాలయాపన చేశారు. అయితే కేంద్ర కాంగ్రెస్ నాయకత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినందున వెనువెంటనే మంత్రి వర్గ విస్తరణ జరిగి బాధ్యతలు చేపడతారని జిల్లా ప్రజలు, రాజకీయ నాయ కులు ఎదురు చూస్తున్నారు.

## చలో హైదరాబాద్‌తో దిగివచ్చిన ప్రభుత్వం

నవతెలంగాణ -మహబూబ్ నగర్

తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం రాష్ట్రవ్యాప్తంగా 25న చలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టడంతో ప్రభుత్వం దిగివచ్చి గ్రామ పంచాయతీ వర్కర్లకు బకాయి జీతాలకు 149 కోట్లు రూపాయలు విడుదల చేసిందని బుధవారం గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నల్లవెల్లి కురుమూర్తి వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.మే నుండి గ్రీన్ ఛానల్ ద్వారా మిగతా ఉద్యోగులకు ఇస్తున్నట్లుగానే రాష్ట్ర ప్రభుత్వం డైరెక్ట్ గా కార్మికుల వేతనాలు వారి అకౌంట్లో వేస్తారని ,అలాగే కొన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీని ఇచ్చారు. సమస్యలు పరిష్కారం కాని యెడల ఏప్రిల్ 19వ తేదీ నుంచి సమ్మెకు కూడా కార్మిక వర్గం సిద్ధమవుతుందని తెలిపారు.కార్మికులు పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. పోరాటాల ద్వారా హక్కులు సాధించుకోవాలని వారు కార్మికులకు పిలుపునిచ్చారు.

మల్టీపర్పస్ విధానం రద్దు కోసం, కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పెట్టిన విధంగా 18 వేల వేతనం అమలు కోసం, ప్రమాదా బీమా 10 లక్షలు, మట్టి ఖర్చులు 50 వేల రూపాయలు, రిటైర్మెంట్ బెనిఫిట్, పెన్షన్, పెర్మనెంట్ కోసం సంఘాల అతీతంగా కార్మికులు పోరాటాలు చేయాలని ,ఏప్రిల్ 19 లోపల ప్రభుత్వమిచ్చిన హామీలు అమలు కానిచో సమ్మెలోకి వెళ్ళనున్నారని వారు నేడు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు.

## క్రీడల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. జిల్లా కేంద్రం భగీరథ కాలనీలోని మైనార్టీ బాలికల గురుకుల1, 2, 3 పాఠశాల సముదాయంలో కింగ్ షోటోకాన్ కరాటే ఆధ్వర్యంలో బుధవారం కరాటే శిక్షణ తీసుకున్న బాలికలకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కొత్వాల్ మాట్లాడుతూ క్రీడలను ప్రోత్సహించడం కోసం ఇటీవలే గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి సీఎం కప్ క్రీడాపోటీలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.ఆత్మరక్షణ కోసం కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని కోరారు. గత కొన్నేళ్ల నుంచి మాస్టర్ జహంగీర్ పాషా ఖాద్రీ విద్యార్థులకు, యువతకు కరాటే శిక్షణ ఇస్తుండడం అభినందనీయమన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ వల్ల మానసికంగా ధృడంగా ఉండవచ్చని అన్నారు. విద్యార్థులు చదువుతోపాటు కరాటే,క్రీడల్లో రాణించాలని కోరారు. కింగ్ షోటోకాన్ ఫౌండేర్ జహంగిర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్ ప్రతిభచాటి గ్రాండ్ చాంపియన్ లో కె. మమత ప్రథమ అఫ్సరబేగం ద్వితీయ, కె. ప్రణీత తృతీయ స్థానంలో నిలిచినట్లు తెలిపారు వైట్ టూ బ్లూబెల్టు ప్రమోషన్ ను మమత, అఫ్సరబేగం, కీర్తన, సాధిక, ప్రణీత పొందినట్లు తెలిపారు. వైట్ టూ ఎల్లో బెల్టును 18 మంది. వైట్ టూ ఆరెంజ్ బిల్లును 39 మంది సాధించినట్లు తెలిపారు.అనంతరం చైర్మన్ కొత్వాల్ బాలికలకు బెల్టులు, సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఎల్సీ ఖాజా బాహుద్దీన్, అకాడమిక్ కోఆర్డినేటర్ ఎండి సలీం,జిల్లా వాలీబాల్ సంఘం ప్రతినిధి చెన్న వీరయ్య, ఆయా మైనార్టీ బాలికల గురుకులాల ప్రిన్సిపల్స్ లక్ష్మి, శ్రీదేవి, సురేఖ, పీఈటీలు పాతిమా బేగం, అనూష, చైతన్య, రాణి , బ్లాక్ బెల్ట్ విద్యార్థులు మారియా బేగం, నేహా ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

## 'పాస్టర్‌ను హత్యా చేసిన నిందితులను శిక్షించాలి'



నవతెలంగాణ - మహబూబ్‌నగర్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి పట్టణంలో చర్చ్ పాస్టర్ పగడాల ప్రవీణ్‌ను హత్యా చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు దాసరి సామ్యూయేల్,ఎంబీసీ చర్చ్ పాస్టర్ వర ప్రసాద్ అన్నారు.బుధవారం జిల్లా కేంద్రంలోని యంబీసీ ఫుట్‌బాల్ గ్రౌండ్, పోస్టాఫీస్, అంబేద్కర్ చౌరస్తా నుంచి తెలంగాణ చౌరస్తాలో అన్ని సంఘాల పాస్టర్లు, క్రైస్తవ విశ్వాసులు క్రొవ్వత్తులతో ర్యాలీ చేసి,నిరసన చేశారు.ఈ సందర్భంగా క్రిస్టియన్ మైనార్టీ అధ్యక్షులు దాసరి సామ్యూయేల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లోని రాజమండ్రి పట్టణంలో చర్చ్ పాస్టర్ పగడాల ప్రవీణ్ మరణించిన విషయం తెలిసిందేనని,తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం శివారు కొంతమూరు వద్ద రోడ్డు ప్రక్కన ప్రవీణ్ మృత దేహాన్ని మంగళవారం ఉదయం స్థానికులు గుర్తించారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందలేదని హత్యేనని పాస్టర్లు ఆందోళనకు దిగారన్నారు. ప్రవీణ్ పగడాల మార్చి 25న ఉదయం 3గం.లకు కొవ్వూరు టోల్ గెట్ సమీపంలో అనుమానాస్పద రీతిలో మరణించాడని తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించి, క్రైస్తవ లోకానికి న్యాయం చేయాలని వారు కోరారు. ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా రాష్ట్రప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్యక్రమంలో యేసు పాదం, పరంజ్యోతి, కన్నా, డానియల్ సుధీర్, దాసరి సుందర్, స్టేటస్ రాజేందర్, మారడోనా కన్నా, సుదర్శన్, బండా సునీల్, పాస్టర్ తిమోతి, ప్రభాకర్, డిఆర్వీ ప్రసాద్‌రావు, బాలరాజ్ పాస్టర్, నాగరాజు, డెన్నీ పాస్టర్, స్వదేశ్ న్యాయవాది, డేవిడ్, స్టీవెన్, ప్రేమ్ కుమార్ తదితరులున్నారు.

## 30 వరకే ఎల్‌అర్‌ఎస్ ఫీజు చెల్లింపు గడువు

- కలెక్టర్ విజయేందిర బోయి
- 25 శాతం రాయితీ సద్వినియోగం చేసుకొండి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ఎల్.అర్.ఎస్ 20 శాతం సబ్సిడీ తో ఫీజు చెల్లింపు 30 వరకు మాత్రమే గడువు మిగిలి ఉందని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఒక ప్రకటనలో తెలిపారు. . 2020 లో దరఖాస్తు చేసుకున్న లేఅవుట్ యజమానులు, డెవలపర్లు, ప్లాట్ల యజమానులు ఈ నెలాఖరు మార్చి 31 లోగా ఫీజు చెల్లించి ప్రభుత్వం కల్పిస్తున్న 25 శాతం రాయితీ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు పొడిగింపు ఉండదని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ పై లేఅవుట్ డెవలపర్లు, సర్వేయర్లు, డాక్యుమెంట్ రైటర్ లకు యజమానులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు లేఅవుట్,ప్లాట్ ల యజమానులు రెగ్యులరైజ్ చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు అనుమతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. నిషేధిత స్థలం లేదా చెరువు, కుంట కింద లేకుంటే ప్లాట్ల యజమాని ఫోన్ కు నేరుగా ఎంత డబ్బులు కట్టాలో సమాచారం వెళుతుందన్నారు. ఎల్ఆర్ఎస్ ఉంటే ప్లాటుకు రక్షణ ఉంటుందని, ఎవరు అక్రమించుకోడానికి అవకాశం ఉండదని అదేవిధంగా లేఅవుట్ ప్లాట్ల ప్రాంతాన్ని మున్సిపాలిటీ ద్వారా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్లాటు అమ్ముకోవా లనుకున్న ఎల్ఆర్ఎస్ ఉన్న ప్లాటు కు మంచి డిమాండు ఉంటుందని తెలిపారు.ఎల్‌అర్ఎస్.కు సంబంధించి దరఖాస్తు దారులు, ప్లాటు యజమానులు ఏవైనా సందేహాలు లేదా వివరాల కోసం కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్: 08542-241165, మహబూబ్ నగర్, నగర పాలక సంస్థ లో హెల్ప్ లైన్ నెంబర్: 7093911352 ను సంప్రదించ వచ్చని తెలిపారు.

## మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

నవ తెలంగాణ- మహబూబ్‌నగర్



మాదకద్రవ్యాల వల్ల సమాజంలో పెరుగుతున్న ఆరోగ్య సమస్యలు, నేరాలు, కుటుంబాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని జిల్లా అదనపు ఎస్పీ రాములు అన్నారు. జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన నిర్వహించారు.మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తుపై చూపించే ప్రభావంపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మాదకద్రవ్యాల వల్ల శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, కుటుంబాల్లో విచ్ఛిన్నం, ఆర్థిక నష్టం, నేరాల పెరుగుదల, విద్యా,ఉద్యోగ అవకాశాల కోల్పోవడం వంటి అనేక సమస్యలు ఏర్పడతాయని వివరించారు. సమాజంలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రభుత్వం, పోలీసులు, విద్యాసంస్థలు, తల్లిదండ్రులు, సామాజిక సేవా సంస్థలు అందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన అవసర ముందన్నారు. పోలీసులు, వైద్యులు, విద్యార్థులు, ఇతర అధికారులు కలిసి "మాదకద్రవ్యాలను అరికట్టేందుకు కృషి చేస్తాం" అనే ప్రతిజ్ఞ చేశారు.యువతను సరైన మార్గంలో నడిపిం చేందుకు అవగాహన కార్యక్రమాలు, కౌన్సెలింగ్, కఠిన చట్టాలు, నిఘాచర్యలు చేపట్టడం ద్వారా మాదకద్రవ్యాల వ్యాపనాన్ని నియంత్రించవచ్చని చెప్పారు. కార్యక్రమానికి జిల్లా వెల్ఫేర్ అధికారి జేరిన, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరి ంటెండెంట్ నాగేశ్వర్ రెడ్డి, మెడికల్ సూపరింటెండెంట్ సంపత్ కుమార్, డీఎస్పీ వెంకేశ్వర్లు, బుచ్చయ్య, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్, వైద్య కళాశాల డైరెక్టర్/ప్రిన్సిపాల్ రమేష్, వైస్ ప్రిన్సిపల్ రమాదేవి, కిరణ్మయి, మహబూ బ్‌నగర్ రూరల్ సీఐ గాంధీ నాయక్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## అంతర్గత డ్రైనేజీ కాల్వ పనులు ప్రారంభం

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ డెస్క్



నవాబ్‌పేట పరిధిలోని లింగం పల్లి గ్రామంలో 4.60 లక్షల రూపాయల అంచనాలతో అంతర్గత డ్రైనేజీ కాలువలను డీసీసీ మాజీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్దే దేశాభివృద్ధి అనే నినాదంతో నిధులు కేటాయించి అభివృద్ధి పథంలో ముందుకు సాగుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గ్రామాలల్లో పలు సమస్యలు తెలుసుకున్నారు.కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య నాయకులు సుధాకర్ రెడ్డి,రాఘవ రెడ్డి,బాల్ రెడ్డి రాజశేఖర్ అమ్మాపూర్ నర్సింలు శంకర్ నాయక్ అంబదాస్ నాయక్ సురేష్ ,నవీన్ ,భీమేశ్వర రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, అంజిలయ్య,అంజయ్య,రాములు,ఇప్పటూర్ సురేష్ ,మాదవులు లోకిరేవు నరేష్,మచ్చేంద్ర శంకర్, సేవ్య నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## పంట నష్టపోయిన రైతుకు ఎకరాకు రూ.30వేలు ఇవ్వాలి

• తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండి జబ్బార్

నవతెలంగాణ-వనపర్తి

రెండు రోజుల కిందట కురిసిన భారీ వడగండ్ల వర్షాలకు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్ట పరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎండీ.జబ్బార్ డిమాండ్ చేశారు. కొత్తకోట మండలం కానాయిపల్లి గ్రామంలో నష్టపోయిన రైతులను పరామర్శించి రైతు పంట పొలాలను పరిశీలించారు. కొత్తకోట కానాయిపల్లి, సంకిరెడ్డిపల్లి, రాయపేట వనపర్తి మండలంలోని క్రిష్ణగిరి, నాశనల్లి, మణిగిల్ల గ్రామంలో మొత్తం 800 ఎకరాల్లో వరి నష్టం జరిగిందని, ప్రభుత్వం పంట నష్ట వివరాలను సేకరించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. 80శాతం వడగండ్ల వర్షాలకు నష్టపోయారని, కానాయపల్లి గ్రామంలో 183 ఎకరాలు నష్టం వాటిల్లిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వము పంట రైతు బీమా ఇన్సూరెన్స్ కల్పించాలని, వాటి ద్వారా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం రైతు రుణమాఫీ రైతు భరోసా ఇంకా 60శాతం ఇవ్వలేదని ఆయన ఆరోపించారు. దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి వెంటనే రైతు పంట పొలాల దగ్గరికి వెళ్లి పరిశీలన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు బక్క శ్రీను, కురుమన్న, వెంకటయ్య, మాసన్న, నరసింహారెడ్డి, గోపాల్ రెడ్డి, చిన్న నరసింహులు, దామోదర్‌ల రైతు పంట పొలాలు నష్టం కొనసాగిందని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, వెంకటయ్య, కురుమన్న, రాములు తదితరులు పాల్గొన్నారు.

## నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ-వనపర్తి

ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు గురువారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు డయాల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వనపర్తి ఆర్టీసీ డీఎం వేణుగోపాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, ఫిర్యాదులను, సలహాలు తెలియజేయడానికి 7382826289 కు ఫోన్ చేయవచ్చని సూచించారు.

## బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు బార్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జీకే.రాములు, ఉపాధ్యక్షులుగా డి.అశోక్ కుమార్, ఏపీ.రాజేందర్, జనరల్ సెక్రెటరీగా కే.ముక్తేశ్వర్, జాయింట్ సెక్రటరీగా ఏస్.అబ్రహం, ట్రెజరర్ ఎం.రామ్‌చందర్, గేమ్ సెక్రటరీ ఎం.రవీందర్ రెడ్డి, లైబ్రరీ సెక్రెటరీ ఏం.అశోక్ కుమార్ గౌడ్, ఎలక్షన్ మెంబర్స్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.శంకర్ లింగం, అడ్వైజరీ కమిటీ మెంబర్స్ వై.తిప్పారెడ్డి, సి.రామేశ్వర్ రెడ్డి, ఎం.గంగాధర్ గౌడ్, ఏ.నారాయణ గౌడ్‌ను ఎన్నుకున్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని బీఆర్ఎస్ నాయకులు రామన్‌పాడు గ్రామానికి చెందిన అక్కల ఆనంద్ గౌడ్ మాతృమూర్తి, నెల్విడి గ్రామానికి చెందిన బాల్‌రామ్ యాదవ్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచన మేరకు బుధవారం మండల బీఆర్ఎస్ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలను పరామర్శించారు. భౌతికకాయాలకు పూలమాలలతో నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వీరి వెంట మాజీ సర్పంచులు కురుమూర్తి, శివశంకర్, కోట్ల తిరుపతయ్య, నాయకులు కొత్తపల్లి మాసన్న, భరత్ రెడ్డి, రామచందర్, ఆవుల బాలకృష్ణ, ప్రవీణ్ చారి, మనోజ్ కుమార్, రవికుమార్, మహేందర్, ఆయా గ్రామాల నాయకులు తదితరులున్నారు.

## పీపీఎల్-8 పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పెబ్బేరు

క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని పొందొచ్చని బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పెబ్బేరు మండలంలోని పెంచికలపాడు గ్రామంలో పీపీఎల్-8 క్రికెట్ టోర్నమెంట్ పోటీలను టాస్ వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు యువతకు ఎంతో మేలు చేయడమే కాకుండా శారీరకంగా ఉత్సాహాన్ని ఆనందాన్ని యువకులలో పోటీతత్వాని పెంపొందిస్తాయన్నారు. అలాగే గ్రామ యువకులు ఈ పోటీలను స్నేహ సోదరా భావంతో నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రాములు యాదవ్, వినయ్, నరేష్ కుమార్, జయన్న, శ్రీనివాసులు గౌడ్, విష్ణువర్ధన్ గౌడ్, కురుమూర్తి పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి

నవతెలంగాణ-పెబ్బేరు

వివాహేతర సంబంధం ఉన్న అనుమానాస్పద స్థితిలో ఓ మహిళ మృతి చెందిన ఘటన వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ వద్ద ఉన్న ఏబీడీ లిక్కర్ కంపెనీ సమీపంలో చోటు చేసుకుంది. పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన మద్దిలేటికి వనపర్తి మండలం పెద్దగూడెం గ్రామానికి చెందిన అంగన్వాడీ ఆయా మణెమ్మ(34)కు 10ఏళ్ల నుంచి వివాహేతర సంబంధం ఉండేది. ఈ క్రమంలో మంళవారం మధ్యాహ్నం వారిద్దరు వనపర్తి జిల్లా పెబ్బేరు మండలం రంగాపూర్ ఏబీడీ లిక్కర్ కంపెనీ పరిసర ప్రాంతాల్లో కలుసుకున్నారు. అయితే మణెమ్మ ఫుల్లుగా మద్యం తాగి అతడి దగ్గరికి వచ్చింది. శారీరకంగా కలిసి ఉన్న సమయంలో ఎక్కిళ్లు పట్టి నురగలు కక్కుతూ మణెమ్మ సోయి లేకుండా పడిపోయింది. చనిపోయిందని గమనించిన ప్రియుడు మద్దిలేటి భయాందోళనకు గురై రాత్రి 12.30గంటల ప్రాంతంలో పెబ్బేరు పోలీస్ స్టేషన్‌కు వచ్చి పోలీసులకు సమాచారం ఇచ్చి లొంగిపోయాడు. పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకొని మణెమ్మ మృతదేహాన్ని వనపర్తి జిల్లా ఆస్పత్రికి తరలించారు. బుధవారం ఉదయం కొత్తకోట సీఐ రాంబాబు, ఎస్సై హరిప్రసాద్ రెడ్డిలు క్లూస్ టీంతో ఘటన స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. అనంతరం మణెమ్మ కుటుంబ సభ్యులను పెబ్బేరు పీఎస్‌కు పిలిపించి విచారణ చేస్తున్నారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బాధిత కుటుంబానికి డాక్టర్ శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ-వీపనగండ్ల

మండల పరిధిలోని తూముకుంట సింగిల్ విండో చైర్మన్ రామన్ గౌడ్ సతీమణి రాధమ్మ గుండెపోటుతో శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న కొల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ శ్రీనివాస్ తూముకుంట గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బాధ్యత లేని అధికారులను తొలగించండి

నవతెలంగాణ-వనపర్తి

జిల్లా కేంద్రంలోని పలు కాలనీలలో, కాసుల కోసం మంచినీటి పైపుల పేరుతో రోడ్లన్నీ ధ్వంసం చేసిన మున్సిపాలిటీ కాంట్రాక్టర్లు, పర్యవేక్షణ లేని అధికారులను వెంటనే విధుల నుంచి తొలగించాలని అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వనపర్తి పట్టణంలోని 18, 5వ వార్డుల్లో పర్యటించి రోడ్లను పరిశీలించారు. అభివృద్ధి పనులు పేరిట రోడ్లన్నీ ధ్వంసం చేయడాన్ని ఖండించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మంచినీటి పైపుల పేరుతో కాంట్రాక్టర్ విచ్చలవిడిగా రోడ్లన్నీ ధ్వంసం చేశారని, వాటిని మళ్లీ వేయాలని డిమాండ్ చేశారు. అసంపూర్తిగా వదిలేసిన పైపుల వల్ల మిషన్ భగీరథ, మంచినీరు వృధా అవుతుందని ఆరోపించారు. పైపులైన్ కోసం తవ్విన గుంతలో పడిన 18 వార్డు వృద్ధురాలు గంధం సంతోషమ్మ కాలు విరిగిందని, దానివల్ల ఇంటిని పోషించే ఆమెకు పెనుబారం పడిందని, ఆమెకు తగిన పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలను పరిష్కరించకుంటే మున్సిపాలిటీ, కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, గంధం భరత్ కుమార్, కొత్త గొల్ల శంకర్, గంధం కొండన్న, గంధం హనుమంతు, గోకారయ్య, సుందర్ రాజ్, నరసింహ, శివన్న, బలకిష్టమ్మ, కురుమూర్తి, జగత్‌పల్లి నరసింహ, లక్ష్మి, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించండి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు



నవతెలంగాణ-వనపర్తి

వనపర్తి జిల్లా కేంద్రంలోని 18వ వార్డులో నెలకొన్న ప్రజా సమస్యలన్నింటినీ మున్సిపల్ అధికారులు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు, టౌన్ కార్యదర్శి పరమేశ్వర చారి డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) వనపర్తి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం 18వ వార్డులో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సర్వేలో తమ దృష్టికి వచ్చిన అంశాలపై వారు మాట్లాడుతూ ప్రధానంగా వాటర్ పైప్ లైన్ వేసి కంకర వేయినందున ఒక మహిళకు కిందపడి కాలు విరిగిందన్నారు. 18వ వార్డులో చేసిన పైప్ లైన్లు మొత్తం తేలుకొని ఉన్నాయి. వాటిని వెంటనే మూయాలన్నారు. వాటి పైన సిమెంటు కంకర వేసి రోడ్డు సైజులో వచ్చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ వార్డులో విద్యుత్తు లో-వోల్టేజి సమస్య ఉన్నదన్నారు. వెంటనే లో-వోల్టేజీ సమస్యను పరిష్కారం చేయాలన్నారు. హనుమంతు ఇంటి పక్కల ఉన్న విద్యుత్ పోల్ ఇంటి స్థలంలో ఉన్నదన్నారు. రోడ్డుపైకి వేయాలన్నారు. విద్యుత్ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. వార్డులో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్నదన్నారు. భూగర్భ డ్రైనేజీ నిర్మాణం చేయాలన్నారు. అర్హులందరికీ ఇళ్లస్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు. చాలామందికి ఫించన్లు లేవని, వారికి పింఛన్లు ఇవ్వాలన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో ఇంటి నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామనడం తప్ప ఒక్క రూపాయి మంజూరు చేయడం లేదన్నారు. వెంటనే ప్రతి ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షలు కేంద్ర ప్రభుత్వం, రూ.5 లక్షలు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దళిత వాడకు స్మశాన వాటిక లేదన్నారు. వెంటనే దళిత వాడకు స్మశాన స్థలం కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో 18వ వార్డు శాఖ కార్యదర్శి గంధం మదన్, సీపీఐ(ఎం) నాయకులు డి.బాలరాజు, ఎం.మన్యం, రత్నయ్య, బాలపీరు, రవి హనుమంతు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు నిబద్ధతతో విధులను నిర్వహించాలి



నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా పోలీసు కార్యాలయ సమావేశ భవనంలో బుధవారం జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, అన్ని పోలీస్ స్టేషన్‌ల ఎస్ఐలతో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ నెల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని అదేవిధంగా పెండింగ్‌లో ఉన్నటువంటి అండర్ ఇన్వెస్టిగేషన్ కేసులలో గ్రేవ్, నాన్ గ్రావ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు చేదించాలన్నారు. అదేవిధంగా బెట్టింగ్, లోన్ యాప్ కార్యకలాపాలపై పూర్తిగా నిఘాను పెంచాలని, బెట్టింగ్ నిర్వహిస్తున్నట్లు సమాచారం తెలిసిన వెంటనే దాడులు చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ప్రజలతో మమేకంగా ఉంటూ సత్సంబంధాలను మెరుగు పరుచుకోవాలని ఆయన అన్నారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలని, జిల్లాలో మాదక ద్రవ్యాలు పూర్తిగా రుపుమపాలని వారిని అరికట్టే దిశగా ప్రతి ఒక్క పోలీసు సిబ్బంది కృషి చేయాలని ఆయన అన్నారు. పోలీస్ సిబ్బంది విధులలో ఉన్నప్పుడు యూనిఫామ్ ధరించి ఉండాలని, సిబ్బంది అవినీతికి దూరంగా ఉంటూ నిజాయితీగా ప్రజలకు సేవలు అందించాలన్నారు. 100 డయల్‌ను ప్రజలు వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నూతన పోలీసు సిబ్బందిని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉండే విధంగా చూసుకోవాలని, వారికి అన్ని విధులపై పూర్తి పరిజ్ఞానాన్ని కల్పించి చైతన్య పరచాలన్నారు. సీసీ కెమెరాలపై ప్రజలకు వివరించి ప్రతి గ్రామంలో ప్రజల సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు చేసే విధంగా చైతన్యపరచాలని ఆయన అన్నారు. ఎస్ఐలు, సీఐలు తమ పరిధిలో ఉన్న ప్రతి గ్రామాన్ని సందర్శిస్తూ ప్రజలకు ఉన్న సమస్యలపై సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, మూఢనమ్మకాలు, డయల్ 100 పై అవగాహన కల్పించి చైతన్య పరచాలన్నారు. సమీక్ష సమావేశంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, డీసీఆర్బీ డీఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి సీఐ కృష్ణ, కొత్తకోట సీఐ రాంబాబు, ఆత్మకూరు సీఐ శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ డీసీఆర్బీ సిబ్బంది, ఐటి కోర్ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

## గొర్రెలు దొంగతనం కేసును చేదించిన పోలీసులు

నవతెలంగాణ-ఆత్మకూరు



అమరచింత మండల పరిధిలోని చింతరెడ్డిపల్లిలో జరిగిన గొర్రెల దొంగతనాన్ని అమరచిత పోలీసులు చేదించారు. ఇది కేసుకు సంబంధించి ఫిర్యాదుదారుడు కురువ నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు ప్రకారం మారుతి 22వ తేదీ రాత్రి 11గంటల సమయంలో చింతరెడ్డిపల్లి గ్రామ సమీపంలో శ్రీ ఆంజనేయ స్వామి గుడి దగ్గరలో యాపల బావి సురేష్ పొలంలో గొర్రెలను ఆపడం జరిగిందని, 23వ తేదీన ఉదయం 6గంటలకు చూడగా 13 గొర్రెలు తక్కువగా వచ్చినాయి.వీటి విలువ రూ.90వేలు ఉంటుందని తెలిపారు. అదేరోజు అనుమానం వచ్చి చుట్టూ ప్రక్కల పొలాలలో గ్రామాలలో వెతికినా కనిపించలేదు. అనుమానం వచ్చి పొలం యజమాని అయిన యాపల బావి సురేష్‌ను అడగగా తడబడుతూ సమాధానం చెప్పడం జరిగింది. అడుగుతుండగా పారిపోవడానికి ప్రయత్నించగా అనుమానం వచ్చి మార్చి 24న అమరచింత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించిన అమరచింత పోలీసులు విచారణ కొనసాగించగా యాపల బాబి సురేష్ మద్యానికి బానిసై విలాసవంతమైన జీవితం గడపడానికి దొంగతనానికి పాల్పడుతున్నట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నట్లు తెలిపారు. ఇతనితో పాటు కుర్వ చిన్న మల్లేష్, మిట్ట నందిమల్ల, భీమన్న గారి సుధాకర్, మిట్ట నందిమల్ల, ఆటోలు దొంగిలించి కోసిగి సంతలో అమ్మినట్లు నిందితులు ఒప్పుకున్నట్లు ఆత్మకూరు సీఐ శివకుమార్ వివరించారు. అమ్మగా వచ్చిన రూ.90వేలు పంచుకోవడం జరిగిందని, వీరిని అందరిని అదుపులోకి తీసుకున్నగా దొంగతనాన్ని ఒప్పుకొని రూ.90వేలు ఆటోను రికవరీ చేసినట్లు సీఐ తెలిపారు. వీరిని బుధవారం కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమరచింత సబ్ ఇన్‌స్పెక్టర్ సురేష్, కానిస్టేబుల్ చెన్నయ్య, రామకృష్ణ, నాగరాజు, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిరోజూ యూపీటీ టెస్టులు అప్‌లోడ్ చేయాలి

నవతెలంగాణ-వనపర్తి

ప్రతి ప్రైవేట్ ఆస్పత్రులలో నిర్వహించే యూపీటీ టెస్టులన్నీ ఎప్పటికప్పుడు ప్రతిరోజూ గూగుల్ షీట్‌లో అప్‌లోడ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ.శ్రీనివాసులు ఆదేశించారు. కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశానుసారం, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఝాన్సీ ఆధ్వర్యంలో ప్రైవేట్ డెలివరీ పాయింట్స్ సంబంధించిన ఆస్పత్రుల యాజమాన్యాలతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రైవేటు ఆస్పత్రికి వచ్చిన పేషెంట్ డీటెయిల్స్‌ని కరెక్ట్‌గా నమోదు చేసి డీఎంహెచ్ఓ కార్యాలయానికి సంబంధించి ఎలాంటి ఇన్ఫర్మేషన్ అడిగిన త్వరగా పంపాలని ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రిలో సీ సెక్షన్ రేటు ఎక్కువగా ఉన్నదన్నారు. ప్రతి ఆస్పత్రి సీ సెక్షన్ తగ్గించి నార్మల్ డెలివరీ అయ్యేలా చేయాలని సూచించారు. కొన్ని ఆస్పత్రులలో 90శాతం కంటే ఎక్కువ సీ సెక్షన్ చేస్తున్నారని, ఇది దారుణమన్నారు. అటువంటి ఆస్పత్రి తగ్గించకపోతే వారిపై యాక్షన్ తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా ప్రైవేట్ ఆస్పతులలో ఇల్లీగల్ అబార్షన్స్ చేసినట్లు తమ దృష్టికి వస్తే ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు.

## మార్చి 18 మాలలకు చీకటి రోజు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్చి 18 ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టినందువల ఈ దినాన్ని మాలలకు చీకటి దినంగా భావిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు మొలకలపల్లి మద్దిలేటి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వర్గీకరణ ద్వారా మాలలకు పూర్తిగా అన్యాయం జరుగుతుందని, తప్పులతడకగా ఉన్న జస్టిస్ షమీం అక్తర్ కమిషన్ ఇచ్చినటువంటి రిపోర్టు ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేసి దళితులను విభజించి రాజ్యాంగం కల్పించినటువంటి సమాన అవకాశాలను అందుకోకుండా చేయడం రాజ్యాంగ విరుద్ధంగా విరుద్ధమని తెలిపారు.ఈ సమావేశంలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గౌరవ సలహాదారుడు కర్నే త్యాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బెజ్జ సహదేవ్, కోశాధికారి బురుగుల నాగరాజు, అన్నదాసుల రమేష్, తిరుమల దేవరాజ్ తదితరులు ఉన్నారు.

## రామోజీ ఫిలిం సిటీలో పేదలకు కేటాయించిన భూములను వారికే ఇవ్వాలి

నవతెలంగాణ-వనపర్తి

పేదలకు ప్రభుత్వం కేటాయించిన భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం ఆక్రమించడం అన్యాయమని, వాటిని వెంటనే బాధిత పేదలందరికీ పంపిణీ చేయాలని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుందని జిల్లా కార్యదర్శి పుట్టా ఆంజనేయులు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని నాగన్‌పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 189, 203లో 577 మందికి ఇండ్ల పట్టాలు పేదలకు ప్రభుత్వం మంజూరు చేసిందని, ఈ భూములను రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యం కబ్జా చేసిందని తెలిపారు. పేదలకు మరొక చోట భూములు కేటాయిస్తానని నమ్మించి మోసం చేసిందని పేర్కొన్నారు. అనేక సంవత్సరాలు వేచి చూసిన పేదలు తమకు కేటాయించిన భూముల మీదకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడాన్ని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కమిటీ తీవ్రంగా అందిస్తుందన్నారు. పేదలను అడ్డుకోవడమే కాకుండా లాఠీఛార్జ్ చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేసిందన్నారు. పేదలకు న్యాయం చేయాలని పోరాటం నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) నాయకులను అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

## వృధాగా పోతున్న నీరు

-ఇలాగైతే పొలాలకు ఎలా అందుతుంది
-రామన్పాడు జూరాలలో పరిశీలన..
-మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్



నవతెలంగాణ-మదనాపురం

మండలంలోని రామన్‌పాడు ప్రాజెక్టులోని కుడి, ఎడమ కాలువల దగ్గర ఉన్న షట్టర్లు పాడవడంతో నిల్వ ఉన్న నీరంతా వృధాగా పోతుందని మాజీ జడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రామన్‌పాడు, జూరాల ప్రాజెక్టును సందర్శించి నీటి మట్టాన్ని పరిశీలించారు. జూరాల ప్రాజెక్టు నుంచి వచ్చిన నీరు రామన్‌పాడులో నిల్వ ఉందనుకుంటే పాడైపోయిన షట్టర్ల నుంచి నీళ్లు వృధాగా పోతుందన్నారు. ఆయా గ్రామాలలో పంట పొలాలకు నీళ్లు అందక ఎండిపోతున్నా కూడా అధికారులు ఎందుకు చొరవ చూపలేకపోతున్నారని విమర్శించారు. కనీసం స్థానిక ఎమ్మెల్యేకైనా రైతుల గోస కనబడనట్టు ప్రవర్తించడం సరికాదన్నారు. ఇలానే ఉంటే ప్రజలు బుద్ధి చెప్పడానికి సంసిద్ధంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బిట్లి యాదగిరి, మాజీ సర్పంచ్ శివశంకర్, మండల నాయకులు కొత్తపల్లి మాసన్న, భరత్ రెడ్డి, రామచందర్, మహేందర్, మనోజ్ కుమార్, గడ్డమీది రవి, ప్రవీణ్ చారి, నరేష్ నాయకులు రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు వరం.. రాజీవ్ యువ వికాసం పథకం

-కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్

నవతెలంగాణ-పెబ్బేరు



నిరుద్యోగ యువతకు రాజీవ్ యువ వికాస్ పథకం వరం లాంటిదని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి ధారపోగు వెంకటేష్ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువతకు భారీ ఎత్తున రుణాలు అందించేందుకు ఈ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈనెల 17 నుంచి ఏప్రిల్ 5 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జూన్ 2న రుణాలు మంజూరు చేస్తారని లబ్ధిదారులకు ఇచ్చే రుణాలలో భారీ శాతం రాయితీ ఉంటుందన్నారు. కావాల్సిన వారు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ, కులం ధ్రువపత్రాలు, ఫొటో, బ్యాంక్ అకౌంట్ బుక్, ఫోన్ నెంబర్, తదితర ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాలన్నారు. రేషన్ కార్డులో పేర్లు ఉన్న వారు మాత్రమే దరఖాస్తు కు అర్హులని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఇటీవల అసెంబ్లీ సమావేశాలలో ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్లకు ప్రభుత్వం ఆమోదం తెలపడం అభినందనీయమన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ



నవతెలంగాణ-పెబ్బేరు

పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అల్లే శ్రీనివాసులు బుధవారం సందర్శించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న జనరల్ ఓపీ రిజిస్టర్, డెలివరీ రిజిస్టర్, ఇన్ పేషెంట్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ తనఖీ చేశారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలని సూచించారు. ప్రసవాల గదిలో ఫ్యాన్లు, బల్బులు, ప్లంబర్ వర్క్ వెంటనే రిపేర్ చేయించాలని అక్కడ ఉన్న వైద్య సిబ్బందికి ఆదేశించారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్లు లీలమ్మ, పార్వతి, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, ఫార్మా సిస్ట్ కుమారి, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, స్టాఫ్ నర్సింగ్ విజయలక్ష్మి, ఆస్పత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలి

• తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్

నవతెలంగాణ - ఆత్మకూరు



ఉపాధి కూలీల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అజయ్ డిమాండ్ చేశారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని పామిరెడ్డిపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి పనుల దగ్గరకు వెళ్లి కూలీలతో మాట్లాడుతూ పని ప్రదేశంలో మంచినీళ్ల వసతి లేనందున మోటార్ బాయిదగ్గరకెళ్ళి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఏర్పడిందని, పని ప్రదేశంలో ప్రభుత్వమే మంచినీళ్ల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కూలికి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేయాలని కోరారు. వారం వారం కూలీలకు పే స్లిప్పులు అందజేయాలన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు భూములు లేని జాబ్ కార్డు కలిగిన కుటుంబ సభ్యులందరికీ పథకాన్ని వర్తింపచేయాలని, ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేయాలనే నిబంధనను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.గత ఏడాదికి చేసిన పనులకు పెండింగ్‌లో ఉన్నటువంటి కూలీ బకాయిలు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంఘం మండల అధ్యక్షుడు పి.శంకర్, మోహన్, కూలీలు మొగిలన్న, రాజన్న, చిట్టెమ్మ, సత్తెమ్మ, రాము, దేవన్న, సత్యమ్మ పాల్గొన్నారు.

## అనంతరాములకు ఘన నివాళి

నవతెలంగాణ-మదనాపురం



ప్రజా సమస్యలు పరిష్కార లక్ష్యంగా ముందుకు సాగి సేవా భావాలతో అందరి మనసును గెలిచిన ఉద్యమ వీరుడు అనంత రాములు అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. మండలంలోని అజ్జకోలు లోని అనంత రాములుకు ఆయన స్తూపం దగ్గర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అజ్జకోలు గ్రామంలోని ప్రజల మధ్య ఉంటూ అందరి సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన అనంతరాములు సేవలు మరు వలేనివి కొని యాడారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రామ కార్యదర్శి మణివర్ధన్, నాయకులు విష్ణు,కోటకొండ చెన్నయ్య, వెంకటేష్, చిరంజీవి, మొగిలి తదితర లున్నారు.

## పగడాల ప్రవీణ్ మరణం తీరని లోటు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

దైవజనులు పగడాల ప్రవీణ్ మరణం తీరని లోటని వనపర్తి కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజు సెక్రటరీ గంధం ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేవుని బోధను చేస్తున్నటువంటి పగడాల ప్రవీణ్ సైనికులు వలె పనిచేసి అనేక సంఘాలను ఆ దేవుడి వైపు మళ్లించడానికి దేవుని చేత ఏర్పాటు చేయబడి అనేకమంది ఏమనస్తులను ఆ ప్రభువైపు మళ్లిస్తూ ప్రపంచవ్యాప్తంగా దేవుని సువార్తను వెదజల్లుతూ క్రీస్తు కొరకు పని చేశారని వారు అన్నారు. రక్షణ టీవీలో నిజ దేవుని గురించి అవగాహన కల్పిస్తూ అనేక డెబ్బెట్లలో పాల్గొని ఆయన మాట్లాడాలని కోరన్నారు. మనిషి మతాన్ని చూడవద్దని మొదట మానవత్వాన్ని చూడమని, నైతిక విలువలను నేర్పించి, మంచి విద్య వాక్యతుర్యం కలిగినటువంటి గొప్ప వ్యక్తి అని వారన్నారు. తల్లిదండ్రులు లేనటువంటి పిల్లలకు ఆయన ఆశ్రయమై వారి యొక్క ప్రతి అవసరం తీర్చిన వ్యక్తిగా నిలబడిన వ్యక్తి అని ఈయన మంచి సాఫ్ట్వేర్ ఇండస్ట్రీస్ కలిగిన వ్యక్తి అని ఆయన మరణం క్రైస్తవ సమాజానికి తీరని లోటని, ఆయన చేసిన పరిచర్యలు, వారి వాకులు ఎల్లప్పుడూ మనతో సజీవంగా ఉంటాయని వారన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కేశవులు, బాల గోవిందు, ట్రెజరర్ జాన్ మార్క్, కోరు కమిటీ, శ్రీలే కమిటీ సంఘ సభ్యులు, రంగస్వామి, యాకోబు, దాసు, పరంజ్యోతి, భాస్కర్, జేడీ ప్రభాకర్, డిజైన్ తదితరులున్నారు.

## క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ వైద్య కళాశాల వారి ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయ క్రీడ ప్రాంగణంలో నిర్వహించినటువంటి క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ పోటీలను బుధవారం ఎస్పీ రావుల గిరిధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలాడే స్ఫూర్తి చాలగొప్పదని, ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలన్నారు. క్రీడలలో గెలుపు ఓటములు సహజమని, క్రీడల ద్వారా దేహదారుఢ్యం మెరుగుపడటంతో పాటు పని ఒత్తులను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కిరణ్మయి,వైద్య కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పంచాంగాన్ని ఆవిష్కరణ

నవతెలంగాణ-వనపర్తి

ఉగాది పండుగ సందర్భంగా తెలుగు సంవత్సరాది నూతన విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని మాజీ ఎంపీ, రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి ఆవిష్కరించారు. పంచాంగ కర్త ఓరుగంటి మనోహర్ శర్మ, వారి కుమారుడు నాగారాజు శర్మలను రావుల చంద్రశేఖర్ రెడ్డి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓరుగంటి మనోహర్ శర్మ మన సంస్కృతి సాంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, ఉంగ్లం తిరుమల్, బండారు కృష్ణ, బీచుపల్లి యాదవ్, ప్రేమ్నాథ్ రెడ్డి, నందిమల్ల రమేష్, ఎండీ.గౌస్, డాక్టర్ డ్యానియాల్, తోట శ్రీను పాల్గొన్నారు.

## రాష్ట్ర రీజనల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ జిల్లా మెంబర్‌గా మహమూద్ జంగీర్ భాష

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ వనపర్తి జిల్లా మెంబర్‌గా తనని ఎంపిక చేయడం సంతోషాన్ని కలిగించిందని మహమూద్ జంగీర్ పాషా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అథారిటీ జిల్లా మెంబర్‌గా నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి హృదయ పూర్వక అభినందనలు తెలిపారు.



3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

## ఐకేపీ వీవోఏలపై రాష్ట్ర ప్రభుత్వా నిర్బంధం ఆపాలి

- ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఐకేపీ వీవోఏలపై రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధం ఆపాలని ఐకేపీ వీవోఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. బుధవారం ప్రభుత్వం నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఐకేపీ వీవోఏల పోరాటాలలో భాగస్వామ్యం అయిందని ప్రస్తుతం మాత్రం మాట మారుస్తూ పట్టించుకోవడంలేదని, పని భారం పెరిగిందని ఉద్యోగ భద్రత లేదని, ప్రమోషన్స్ లేవని అన్ని సమస్యలతో సతమతమవుతున్న ఐకేపీ వీవోఏలను రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఐకేపీ వీవోఏల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు రూ.20వేల వేతనం ఇస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మార్చి 25న ఛలో హైదరాబాద్ కార్యక్రమం ఐకేపీ వీవోఏలు చేపట్టారని తెలిపారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వం పోలీసులను ఉపయోగించి నిర్బంధించిందని ఇలాంటి నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేమని ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుంటే ప్రభుత్వంపైన పెద్ద ఎత్తున పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పర్వతాలు, రామయ్య, కోశాధికారి అశోక్, ఐకేపీ వీవోఏల సంఘం జిల్లా నాయకులు వెంకటయ్య, మల్లేష్, సునీత, శశిరేఖ, రేణుక, అలివేల, బేగం, వెంకటేష్ పాల్గొన్నారు.

## టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ

నవతెలంగాణ-కొల్లాపూర్



కొల్లాపూర్ ఏరియా ఆస్పత్రిలో ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవ సందర్భంగా బుధవారం టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్టు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ స్వరాజ్య లక్ష్మి, డిప్యూటీ టీఎంహెచ్ఓ డాక్టర్ వెంకట దాస్, జిల్లా టీబీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్, ఏరియా ఆస్పత్రి సూపరింటెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పేషెంట్లకు న్యూట్రిషన్ కిట్టు పంపిణీ చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించి ఆస్పత్రిలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీబీ రకం ఆధారంగా చికిత్స మార్గదర్శకాల ప్రకారం డాక్టర్ వివిధ మందులను సూచిస్తారు. ఈ వ్యాధి చికిత్స చేయగల నయం చేయగల వ్యాధి యాక్టివ్ డ్రగ్ సెన్సిబుల్ ఇది మొదటి రెండు నెలల్లో ఆరు యాంటీ మైక్రోబయల్ డ్రగ్స్‌తో కూడిన ప్రామాణిక నాలుగు నెలల కోర్సుతో చికిత్స చేస్తారు. తర్వాత మూడు నెలల్లో నాలుగు మందులను కొనసాగించాలి. చికిత్స చేసే వైద్యుడు ప్రతిస్పందనను బట్టి మార్గదర్శకాల ప్రకారం చికిత్సను తొమ్మిది నెలలకు పొడిగించవచ్చు తెలిపారు. తెలంగాణ టీబీ కంట్రోల్ రీజినల్ డైరెక్టర్ అనురాధ జాయింట్ డైరెక్టర్ రాజేశం చేతుల మీదుగా రాష్ట్ర ఉత్తమ టీబీ సూపర్వైజర్‌గా అవార్డు అందుకున్న రాజ్ కుమార్‌ను డీఎంహెచ్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టీబీ అధికారులు, ల్యాబ్ సూపర్వైజర్ రాజకుమార్, కొల్లాపూర్ డివిజన సూపర్వైజర్ ముక్తారామద్, అచ్చంపేట ఖరీఫ్ ఖాన్, నాగర్‌కర్నూల్ సూపర్వైజర్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## దాత సహాయంలో విద్యలో ఎదగాలి

- కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి

నవతెలంగాణ- తెలకపల్లి



ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు దాత సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సీఎల్ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సీఎల్ఆర్ సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కారువంగ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8, 9, 10వ తరగతి మెరిట్ విద్యార్థులకు 3 నెలలకు సంబంధించిన నగదు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు రూ.56వేల నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు. ఈ మెరిట్ పారితోషకాన్ని దాత సి.దామోదర్ రెడ్డి గత 8ఏళ్లుగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమన్నారు.దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో ఎదిగి నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చల్మారెడ్డి, ఉపాధ్యాయులు రామ్‌రెడ్డి, కురుమూర్తి, విజయ్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్, వెంకటేశ్వర్లు, సీఎల్ఆర్ విద్యా సంస్థ అధ్యాపకులు వి.భాస్కర్ రెడ్డి, విద్యార్థులున్నారు.

## అభయుడి హుండీ ఆదాయం రూ.5.10లక్షలు

నవతెలంగాణ-ఊరుకొండ

మండల పరిధిలోని ఊరుకొండపేట శ్రీ పబ్బతి అంజనేయస్వామి దేవాలయ హుండీ ఆదాయం రూ.5లక్షల 10వేల 977 వచ్చినట్లు ఆలయ ఈవో సత్య చంద్రారెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని ఉరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ చైర్మన్, ధర్మకర్త మండలి ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ వీణాదరి అధ్యక్షతన ఊరుకొండ ఎస్సై కృష్ణదేవ సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించారు. 2025 జనవరి 20 నుంచి 2025 మార్చి 26 వరకు రూ.5లక్షల 10వేల 977 ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ ఎస్.సత్యనారాయణ రెడ్డి, చైర్మన్ ధర్మకర్త మండలి సభ్యులు బొందయ్య గౌడ్, వెంకటమ్మ ఆంజనేయులు, మల్లేష్, రమేష్, విజయేందర్, జి.వెంకటయ్య, బంగారయ్య, పత్యనాయక్, ఆలయ అర్చకులు, మనోహర్ రెడ్డి, శ్రీశైలం పాల్గొన్నారు.

## జిల్లా డీసీసీబీ అధ్యక్ష పదవి మాజీ ఎంపీపీకే ఇవ్వాలి

- తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శిబొల్లె విష్ణు మహారాజ్

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

త్వరలో నిర్వహించబోయే నామినేటెడ్ పదవులు భర్తీలో భాగంగా నాగర్‌కర్నూల్ జిల్లా డీసీసీబీ అధ్యక్ష పదవిని పెద్దకొత్తపల్లి మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్‌కు ఇవ్వాలని తెలంగాణ దండోరా రాష్ట్ర కార్యదర్శి బొల్లె విష్ణు మహారాజ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెద్దకొత్తపల్లి మండలంలో పిలిస్తే పలికే నాయకులుగా పేదల పెన్నిధిగా నిరంతరం ప్రజాసేవలో, ఎవరు ఆర్థిక పరిస్థితుల్లో ఇబ్బందులు పడుతున్న వెంటనే స్పందించే ఆర్థిక సహాయం చేసే గుణం ఉన్న పేదల పెన్నిధిగా పేరు తెచ్చుకుని సూర్య ప్రతాప్ గౌడ్ లాంటి వారికి మాత్రమే అలాంటిపదవి హుందాగా తనం కాంగ్రెస్ కోసం అహర్నిశలు పని చేసి, ఎమ్మెల్యేను, ఎంపీని గెలిపించుకున్న సత్తా ఉన్న నాయకుడు, కాంగ్రెస్‌ని కొల్లాపూర్ నియోజకవర్గంలో ఒక తాటిపైకి తెచ్చిన ఏకైక వ్యక్తి ఆయన అన్నారు. పదవికి గౌరవం, వన్నె తెచ్చే వ్యక్తి ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ అన్నారు. అలాగే మండల ప్రజలు, నియోజకవర్గ అన్ని మండల ప్రజలు కూడా మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ నాయకత్వాన్ని కోరుతున్నారన్నారు. జిల్లా డీసీసీబీ చైర్మన్ పదవి ఇచ్చి నియోజకవర్గ మండలాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.

## పారిశుద్ధ్యం పడకేసిన వేళ

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



మండలంలోని వివిధ గ్రామాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టకపోవడం వలన గ్రామాలలో డ్రైనేజీలు చెత్తాచెదారంతో నిండిపోయి దుర్వాసన, దోమల బెడద ఎక్కువై ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఉందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. అదేవిధంగా పలు గ్రామాలలో డ్రైనేజీలు పూర్తిగా తీయకపోవడం వలన వాటి నుంచి విషసర్పాలు బయటికి రావడం వలన ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తాయని భయం తో గతంలో ఓ గ్రామంలోని బాధితుడు మండల అధికారులకు ఫిర్యాదు చేయ డం జరిగింది. కానీ నేటి వరకు అలాంటి పారిశుద్ధ పనులు చేపట్టకపోవడం వలన రాత్రివేళ దోమల బెడద ఎక్కువ అవుతుందని గ్రామాల్లో ఉన్న ప్రజలు చెబుతున్నారు. కానీ గ్రామంలో ఉన్నటువంటి పాశుద్ధ కార్మికులు జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొన్ని గ్రామాలలో పరిశుద్ధ కార్మికులు తక్కువ గా ఉండటం వలన పారిశుద్ధ్యం పడకేసే విధంగా ఉంటుంది. దీనికంత కారణం స్థానిక ప్రజా ప్రతినిధులు లేకపోవడం వల్ల, గ్రామాల అభివృద్ధిలో కుంటూ పడుతున్నట్లు ఉన్నాయని మండలంలోని పలు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే స్థానిక సంస్థ ఎన్నికలు నిర్వహించి గ్రామాల అభివృద్ధిని చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## 'ఉపాధి కూలీలకు కనీస వసతులు కల్పించాలి'

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్



జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద పని చేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.నరసింహ డిమాండ్ చేశారు. కోడేరు మండల పరిధిలోని నాగులపల్లిలో ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి ఆయన తెలుసుకు న్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువున్న నేపథ్యంలో కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులైన తాగునీరు, టెంటు, మెడికల్ కిట్లు అధికారులు విధిగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. పనిచేస్తున్న కూలీలకు హాజరు గాని లేదా కొలతలు గాని ప్రామాణికంగా తీసుకోవాలని డిమాండ్ చేశారు. హాజరుతోపాటు కొలతలు తీసుకోవడం సమంజసం కాదన్నారు. వ్యవసాయ రంగంలో పని దినాలు పడిపోయినందున ఉపాధి హామీ పథకం పనులను సంవత్సరానికి 200 రోజులు పని కల్పిస్తూ రోజు 600 రూపాయలు కూలి డబ్బులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే కూలీలకు గడ్డపారలు, పారలు, తట్టలు తదితర పనిముట్లు కూడా సరఫరా చేయాలని గడ్డపార మొనలకు తట్టలకు డబ్బులు కూలీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే మేట్లకు కూడా సెమీస్కిల్డ్ విధానాన్ని అమలు చేసి జాబ్ కార్డు పనిదినాలతో నిమిత్తం లేకుండా మేట్లకు కనీస వేతనం ఇవ్వాలని ఆయన అన్నారు.

### మహిళా రైతులకు..

# సబ్సీడీపై వ్యవసాయ పనిముట్లు

- మహిళా సంఘాలు, చిన్న, సన్నకారు మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యం
- పథకంలో చెయ్యితో వాడే పరికరాలు 20 గుంటలు ఉన్న రైతులు యంత్రాలకు అర్హులు
- దరఖాస్తుకు ఈనెల 28 వరకు అవకాశం





నవతెలంగాణ-ఉప్పునుంతల

సబ్-మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్(ఎస్ఎంఏఎం) పథకం కింద రైతులకు 50శాతం రాయితీపై వ్యవసాయ పని ముట్లు, యంత్రాలు అందించేందుకు మహిళా రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి చంద్ర శేఖర్ బుధవారం ఈ పథకం గురించి క్లుప్తంగా వివరిస్తూ నవ తెలంగాణతో మాట్లాడారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో 50శాతం సబ్సీడీపై ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయన్నారు. తదితర పని ముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని, ఆసక్తి, అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తుతో పాటు ఫొటో, పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ జిరాక్స్, ట్రాక్టర్‌తో పని చేసే యంత్రాలకు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు జతచేసి మండల వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని కోరారు. ఆసక్తి గల మహిళా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణపై సబ్ మిషన్ అనేది వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖచే నిర్వహించబడుతున్న ఒక కార్యక్రమం, ఇది వ్యవసాయ యంత్రాలకు సబ్సీడీలను అందిస్తుంది.

ఈ పథకం చిన్న, సన్నకారు రైతులకు వ్యవసాయ యాంత్రీకరణను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

పథకం లక్ష్యాలు..

వ్యవసాయ శక్తికి సాగు యూనిట్ విస్తీర్ణానికి నిష్పత్తిని పెంచడానికి కస్టమ్ నియామక కేంద్రాలను ప్రోత్సహించడానికి భాగస్వాములలో అవగాహన కల్పించడానికి వ్యవసాయ యంత్రాల పనితీరు, ధృవీకరణను నిర్ధారించడం కార్మికుల కొరతను తీర్చడానికి వ్యవసాయ పనులు త్వరగా పూర్తి చేయడానికి పంట దిగుబడి సామర్థ్యాన్ని సాధించడానికి కార్మిక ఖర్చులను తగ్గించడానికి సబ్సీడీలు ఈ పథకం ఎస్సీ, ఎస్టీ, చిన్న, సన్నకారు, మహిళా రైతులకు 50శాతం సబ్సీడీని అందిస్తుంది. ఈ పథకం ఇతర లబ్దిదారుల రైతులకు 40శాతం సబ్సీడీని అందిస్తుంది. ఈ పథకం గ్రామీణ వ్యవస్థాపకులు, నమోదిత రైతు సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు బ్లాక్ స్థాయి కస్టమ్ నియామక కేంద్రాలకు 40శాతం సబ్సీడీని అందిస్తుంది. ఈ పథకం రిజిస్టర్డ్ రైతు సంఘాలకు సబ్సీడీని, గ్రామస్థాయి కస్టమ్ నియామక కేంద్రాలకు అందిస్తుంది. ఈ పథకం వ్యవసాయంలో డ్రోన్ల వాడకాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పథకం లింగ-స్నేహపూర్వక పరికరాల వాడకాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ పథకం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, అధిక విలువ కలిగిన వ్యవసాయ పరికరాల వాడకాన్ని ప్రోత్సహిస్తుంది. ఉప్పునుంతల మండల మహిళా రైతులకు కులాల వారిగా వ్యవసాయ పనిముట్లు ఇవే.. 1) బ్యాటరీ హ్యాండ్ స్ప్రేయర్-5, జనరల్ 4, ఎస్టీ 1, వెయ్యి రూపాయల సబ్సీడీ. 2) పవర్ స్ప్రేయర్ -5, జనరల్ 4, ఎస్సీ 1, సబ్సీడీ రూ.9వేలు. 3) రోటవేటర్-2, జనరల్ 2, సబ్సీడీ రూ.48వేలు. 4) సీడ్ కంమ్ ఫర్టిలైజర్ల డిల్ -1, ఎస్టీ 1, సబ్సీడీ రూ.30వేలు.

## ప్రశాంతంగా ముగిసిన గణితం పరీక్ష





నవతెలంగాణ-తిమ్మాజీపేట

నాగర్‌కర్నూల్ జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు బుధవారం గణితం పరీక్ష నిర్వహించగా ప్రశాంతంగా ముగిసిందని, ఇక జిల్లావ్యాప్తంగా 20 మండలాల్లో 60 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో మొత్తం 10,560 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా 10,535 మంది విద్యార్థులు హాజరయ్యారు. 25 మంది విద్యార్థులు నేటి గణిత పరీక్షలకు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఏ.రమేష్ కుమార్ తెలిపారు. పరీక్షను ప్రతీ రోజు నిర్వహించే విధంగానే ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు నిర్వహించగా మొత్తం 99.76 శాతం మంది పరీక్షలకు హాజరైనట్లు డీఈఓ తెలిపారు. పరీక్షా కేంద్రాలను డీఈవో, ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రాజశేఖర్ రావు తోపాటు 4 ఫ్లయింగ్ స్క్వాడ్లు జిల్లాలో మొత్తం 33 పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు. అంతకుముందు ఉదయం పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడంలో చీఫ్ సూపరింటెండెంట్లు ప్రధాన బాధ్యత వహించాలని, ఉదాసీనతకు వీల్లేదని, ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ప్రాంతీయ విద్యాశాఖ సంచాలకులు, పదో తరగతి పరీక్షల జిల్లా పరిశీలకురాలు విజయలక్ష్మి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు. జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పరీక్షల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆమె దిశానిర్దేశం చేశారు. పరీక్షల నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా సంబంధిత అధికారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. మిగిలిన 3 పేపర్ల పరీక్షలు ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించాలని సూచనలు జారీ చేశారు.

**మూల్యాంకన కోడింగ్ ప్రక్రియను జాగ్రత్తగా నిర్వహించాలి : డీఈఓ**

పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం, కోడింగ్ ప్రక్రియను అత్యంత పకడ్బందీగా నిర్వహించి, ప్రతి జవాబు పత్రాన్ని జాగ్రత్తగా కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ.రమేష్ కుమార్ అధికారులను ఆదేశించారు. బుధవారం నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను ఈనెల 27వ తేదీ నుంచి కోడింగ్ ప్రక్రియను సజావుగా నిర్వహించేందుకు కోడింగ్ అధికారులు, సహాయ కోడింగ్ అధికారులకు ఒకరోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణ తరగతుల్లో డీఈఓ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మూల్యాంకనం ప్రారంభించే కన్నా ముందు నిర్వహించే కోడింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా సజావుగా నిర్వహించాలని డీఈఓ సూచించారు. జవాబు పత్రాలపై ఉన్న ఓఎంఆర్ షీట్స్ (విద్యార్థి వివరాలు)ను తీసివేసి, కోడింగ్ చేసి, మూల్యాంకనం అనంతరం ఆ విద్యార్థి వివరాలను జవాబు పత్రాలపై ఉంచే ప్రక్రియనే అత్యంత కీలకమైనదని, కోడింగ్ ప్రక్రియలో పాల్గొనే అధికారులు అత్యంత నిబద్ధతతో పనిచేయాలని డీఈఓ సూచించారు.అంతకుముందు పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్‌రావు కోడింగ్ ప్రక్రియపై శిక్షణను అందించారు. అనంతరం రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన పదో తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదిలో పదో తరగతి జవాబు పత్రాల బెండలను డీఈవో పరిశీలించారు. ఈ శిక్షణ తరగతుల్లో ఏసీ రాజశేఖర్ రావు, చీఫ్ కోడింగ్ అధికారులు కురుమయ్య, యాదగిరి, సహాయ కోడింగ్ అధికారులు లత, నాగరాజ్, కృష్ణారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వెంకటయ్య, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఎత్తిపోతల పథకాలు పూర్తి చేసి రైతులను సాగునీరందించాలి

- అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు మరింత వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గతంలో ఎత్తిపోతల పథకం పనులు నత్తనడకన నడిచి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వందల కిలోమీటర్ల మేర కేఎల్ఐ కాల్వలు తవ్వినప్పటికీ వాటికి డైవర్షన్, గేట్ వాల్స్ ఏర్పాటు చేయకపోవడం వల్ల కృష్ణా జలాలు వృధాగా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షం వస్తే చాలు కాలువలో ఉన్న నీరు మొత్తం వృధాగా పోతుందని ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఈ విషయంపై ఇరిగేషన్ శాఖ మంత్రి వెంటనే స్పందించి ఈ వేసవిలోనే పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నియోజకవర్గంలోని మాడుగుల మండలంలో దాదాపు నాలుగు వేల ఎకరాల పంటలు దెబ్బతిన్నాయని, ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు పంట నష్ట పరిహారం ఇప్పించాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు.అధికార పార్టీ ఎమ్మెల్యేగా కొనసాగుతూ రైతుల పక్షాన అవకాశం వచ్చినప్పుడల్లా రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యేను నియోజకవర్గ రైతులు అభినందిస్తున్నారు. కసిరెడ్డి కృషి ఫలితంగానే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ఈ స్థాయిలో ఉందని, పనులు నూటికి నూరు శాతం పూర్తి చేయించి ఈ ప్రాంత రైతాంగానికి సాగునీరు అందించాలని రైతులు కోరుతున్నారు.

## ఈద్గా వద్ద ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్

రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించే ఈద్గాల వద్ద జరుగుతున్న ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బుధవారం పరిశీలించారు. తహసిల్దార్ ఇబ్రహీం, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పార్టీ ముఖ్య నాయకులు శానవాజ్ ఖాన్, తదితరులతో కలిసి ఎమ్మెల్యే ఈద్గా వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించేందుకు ఇక్కడికి వచ్చే ముస్లిం సోదరులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

## అంబేద్కర్ దీక్షలో ఏక్ నీరంజన్

- 13 ఏళ్లుగా దీక్షలో ఉంటూ సామాజిక న్యాయం కోసం పోరాటం
- నిచ్చెన కుల వ్యవస్థను కూకటి వేళ్లతో కూల్చుతాం
- దీక్షలో ఉన్న ఏక్ నిరంజన్



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

సమాజంలో ఉన్న ప్రతి ఒకరు కులమతాల కతీతంగా రాజ్యాంగ ఫలాలు పొందడం కోసమే నేనీదీక్ష చేస్తున్నాను. రాజ్యంగం పరిరక్షణ, పేదోడికి సమ న్యాయం చేయడమనేది మన భీంరావు అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోనే ఉంది. అది యావత్ భారత్ ప్రజలు నేడు అనుభవిస్తున్నారు. ఇంకా కొన్ని ప్రాంతాలలో కొంతమంది సామాజిక వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందడం లేదు. అందుకే నేను అంబేద్కర్ దీక్ష 13 ఏళ్లుగా కొనసాగిస్తున్నాను. చెంచులు, ఆదీవాసీలకు నేటికి కూడు, గూడు లేదు. నాటి స్వతంత్ర్య పోరాటం మొదలుకొని నేటి తెలంగాణ ఉద్యమం దాక అంబేద్కర్ మార్గదర్శి అని నేను నమ్ముతూ .. ప్రజలను చైతన్యం చేయడానికి కంకణం కట్టుకున్నానని కల్వకుర్తి మండలం రాచూరు గ్రామానికి చెందిన దీక్షలో ఏక్ నీరంజన్‌లా ఉన్న నీరంజన్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. దీక్షను ఎందుకు చేస్తున్నారని మీడియా ప్రశ్నిస్తే ఆయన ఇలా స్పందించారు. 2013 నుంచి ఇప్పటివ రకు దీక్షలో పాల్గొంటూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆలోచన విధానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ మనకు అందించిన రాజ్యాంగాన్ని ప్రజలకు వివరిస్తూ వారు మన కోసం కుటుంబాన్ని త్యాగం చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల కోసం నిరంతరం పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్. నేటికీ అంబేద్కర్ అంటే గ్రామంలో ఒక మూలన ఉండే విగ్రహంలా చూస్తున్నారు. తప్ప ఆయన మన కోసం చేసిన సేవలను గుర్తుచేసి ఈరోజు మనం ఓటు హక్కును వినియోగించుకుంటున్నామంటే అది ఆయన పుణ్యమేనని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఒక ఎమ్మెల్యేగా ఒక ఎంపీగా ఒక జడ్పీటీసీగా, ఒక ఎంపీటీసీగా, ఒక సర్పంచ్‌గా, ఒక వార్డ్ మెంబర్‌గా అవుతున్నారంటే అంతా ఆయన పుణ్యమే అది గుర్తించడం కోసమే 12ఏళ్లుగా భీమ్ దీక్షలో పాల్గొంటూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకుంటూ దీక్షలో పాల్గొంటాం.

## నవోదయలో ప్రవేశ పరీక్ష ఫలితాల వెల్లడి

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ డెస్క్

బిజినపల్లి మండలంలోని వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలో ఆరు, తొమ్మిదవ తరగతులలో ప్రవేశానికి గాను ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులై, ఎంపికైన విద్యార్థుల ఫలితాలను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ పి.భాస్కర్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆరో తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 75 మంది విద్యార్థులు, 9వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైన 13 మంది విద్యార్థుల ఫలితాల వివరాలను నవోదయ వెబ్‌సైట్‌లో ఉంచినట్లు, ఎంపికైన విద్యార్థులకు వారి వ్యక్తిగత ఫోన్ నెంబర్లకు, చిరునామాకు వాట్సప్ మెసేజ్‌ల ద్వారా, పోస్టు ద్వారా సమాచారాన్ని అందించి, సంబంధిత ఫారాలను పంపుతున్నట్లు ఆయన చెప్పారు. ఎంపికైన విద్యార్థులు వారి తల్లిదండ్రులు నవోదయ విద్యాలయానికి ప్రత్యక్షంగా రావాల్సిన అవసరం లేదని ఎంపికైన వారందరికి వ్యక్తిగతంగా సమాచారం అందించి ధ్రువ పత్రాలను సేకరిస్తామని, అన్ని వివరాలను ఎంపికైన వారందరికి తెలుపుతామని ఆయన తెలిపారు.

## నేడు మేకల సంత బహిరంగ వేలం

**చారకొండ :** మండల పరిధిలోని జూపల్లి గ్రామంలో నేడు మేకల సంత వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ సునీత, గ్రామ పంచాయతీ కార్యదర్శి కే.శ్రవణ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మేకల, గొర్రెల సంత వేలం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేలంపాటలో సంత సొంతం చేసుకున్న వారు 9 ఖాళీ చెక్కులు కలిపి ఇవ్వవలెను. వంద రూపాయల బాండ్ పేపర్ మీద లీజ్ అగ్రిమెంటు వ్రాయించుకొనవలెను. యాభై శాతం డబ్బులు కట్టవలెను. ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనాలని కోరారు.

## డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ

నవతెలంగాణ-కల్వకుర్తి టౌన్



పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక బుధవారం నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాలకృష్ణ తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్‌పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం వ్యాపారులు విస్తృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తామని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలకృష్ణకు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్‌కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలకృష్ణ గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయ భాస్కర్, వెంకట్ రెడ్డిలు ప్రకటించారు. విజయం సాధించిన బాలకృష్ణను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం కృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలకృష్ణ కృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
4
నారాయణపేట
గురువారం | మార్చి 27, 2025 | www.navatelangana.com

## ఓపెన్ స్కూల్ పరీక్షలకు..
## పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

జిల్లా కేంద్రంలో ఏప్రిల్,20, 2025 నుంచి ఏప్రిల్ 26, 2025 వరకు జరిగే సార్వత్రిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో సమన్వయ సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట జిల్లా కేంద్రంలో ఎనిమిది సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఎస్సీకి సంబంధించి మూడు సెంటర్లలో 600 మంది విద్యార్థులు, ఇంటర్మీ డియట్‌కు ఐదు సెంటర్లలో 990 విద్యార్థులు పరీక్షలు రాయబోతున్నారని తెలిపారు. ఆయా పరీక్షల పూర్తి ఏర్పాట్లను జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. అధికారులు అందరూ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాల వద్ద పూర్తి స్థాయిలో బందోబస్తు నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లైన్ డిపార్ట్మెంట్ జిల్లా అధికారులు, డీఎస్పీ నల్లపు లింగయ్య , జిల్లా విద్యాశాఖ టాస్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ , డీఎంహెచ్ఓ డాక్టర్ కే. సౌభాగ్య లక్ష్మి , డీఐఓ సుదర్శన్ రావు, పోస్టాఫీస్ సూపరింటెండెంట్, డీపీఓ అధికారి కృష్ణయ్య పాల్గొన్నారు.

## వరి పంటల పరిశీలన



నవ తెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా మద్దూర్ మండల పరిధిలోని నంది పాడు, పల్లెర్ల గ్రామాలలో సోమవారం కురిసిన అకాల (వడగండ్లవాన) వర్షాలకు నష్ట పోయిన వరి పొలాలను అఖిలభారత ఐక్య సంఘం (ఏఐయుకేఎస్) మద్దూర్ మండల కమిటీ అధ్యక్షులు బండ మీది రాములు ఆధ్వర్యంలో ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి బీ.యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, సహాయ కార్యదర్శి కొండ నర్సింలు, నారాయణ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సోమవారం కురిసిన వడగండ్ల వర్షాలకు దాదాపు 150 వరి, ఐదారు ఎకరాలు కీరదోస పంటలు పూర్తిగా నష్టపోవడం జరిగి ందని అన్నారు. రైతులు ఆరుగాలం కష్టించి ఎకరాకు దాదాపు రూ.30 నుంచి 40 వేల పెట్టుబడులు పెట్టి నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎండల తీవ్రతకు బోరు బావులలో నీరు ఇంకిపోయి రాత్రింబవళ్లు నిద్రలేక బొట్టుబొట్టు నీరును పారించి, అడవి పందుల బెడద నుంచి పంటలను కాపాడి అందాజా15 రోజులలో పంటలు చేతికి వస్తాయని భావిస్తున్న తరుణంలో వడగండ్ల వాన కురవడంతో చేతికొచ్చిన పంట నష్టపోయి రైతులకు కడగండ్లు మిగిలాయన్నారు. ఈ విషయాన్ని రెవెన్యూ, వ్యవ సాయ శాఖ అధికారులు భూములను పరిశీలించి పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు ఎకరాకు రూ. 50 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబటి నర్సింలు, రైతు సంఘం మండల నాయకులు బోడు కిష్టప్ప, రైతులు గొల్ల గంగప్ప, మైపాల్మాటూర్ రాజు, కేశప్ప, రాములు, మొగులమ్మ, మద్దూర్ గుండప్ప, మదరప్ప, రైతులు పాల్గొన్నారు.

## మక్తల్ మున్సిపాలిటీలో ..
## కాంగ్రెస్ జెండాను ఎగురవేద్దాం

- కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశం
- కాంగ్రెస్ నాయకులు కట్టా సురేష్ కుమార్‌గుప్తా

నవతెలంగాణ - మక్తల్

రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేద్దామని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు.. కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ ఏ.రవి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన మున్సిపాలిటీ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో సీనియర్ నేతలు కట్టా సురేష్ కుమార్ గుప్తా, మం డల అధ్యక్షులు గణేష్ కుమార్, బీ.చంద్రకాంత్ గౌడ్ తదితరులు పాల్గొని మాట్లాడుతూ. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మక్తల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని, మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని హస్తగతం చేసుకోవాలని, అం దుకు తగ్గట్టుగా కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు, శ్రేణులు ఇప్పటినుంచి సంసిద్ధం కావాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో చేపట్టిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని, అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చొరవ తీసుకో వాలని సూచించారు. రాష్ట్రప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనట్టుగా అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందేందుకు చర్యలు చేపడుతుందని అన్నారు. గత పదేళ్లలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ప్రస్తుతం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందాయని తెలిపారు. ప్రతి బూత్ లోనూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వివరించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేసి, రాబోయే ఎన్నికల్లో మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేసే విధంగా సమిష్టి కృషి చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు సూచించారు.కార్యక్రమంలోనాయకులు,కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే



నవ తెలంగాణ - మరికల్

రంజాన్ పండుగను పురస్కరించుకొని మరికల్ మండల కేంద్రంలో బుధవారం జామా మజీద్ లో వీరబసంత్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఇఫ్తార్ విందులో మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు లంబడి తిరుపతయ్య, కృష్ణారెడ్డి, అశోక్ కుమార్, అనిమిరెడ్డి, మాజీ సర్పంచ్వ కె గోర్ధన్, బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, పట్టణ అధ్యక్షులు , ముస్లింలు పాల్గొన్నారు.

## సీతారామ స్వామి బ్రహ్మోత్సవాలపై సమీక్ష



చారకొండ : మండల పరిధిలోని శిరుసనగండ్ల గ్రామంలో నిర్వహించనున్న సీతారామ స్వామివారి బ్రహ్మోత్సవాలపై బుధవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు ముఖ్య అతిథులుగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి, ప్రొల్యూషన్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ జాతర ఏర్పాట్లు భద్రతాచర్యలు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలనే అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళిక రూపొ ందించాలని అన్నారు. ప్రత్యేకంగ ఆర్థిక సహాయ నిధులు, పోలీస్ బందోబస్తు, తాగునీటి వసతి, మెడికల్ క్యాంపులు, రోడ్డు మరమ్మ తులు, లైట్లు తదితర అంశాలపై చర్చించడంతో పాటు జాతర విజయవంతం కావడానికి సంబం ధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రతి విభాగం బాధ్యతగా వ్యవహ రించాలని, జాతరకు వచ్చిన భక్తులకు ప్రభుత్వ సహాయ,సహకారాలు పూర్తిస్థా యిలో అందు బాటులో ఉండాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గుండె వెంకటయ్య,బలరాంగౌడ్,జేసీబీ వెంకటయ్య, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

## ఖాళీగా డిప్యూటీ తహసీల్దార్ కుర్చీ



నవతెలంగాణ - క్రిష్ణా

తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ లేకపోవడంతో మండల ప్రజలు వివిధ ధ్రువీకరణ పత్రాల కోసం తీవ్ర ఇబ్బంది పడుతున్న పరిస్థితి నెలకొంది. క్రిష్ణ మండల తహసీల్దార్ కార్యాలయంలో ఇక్కడ విధులు నిర్వహి స్తున్న డిప్యూటీ తహసీల్దార్ బదిలీపై వెళ్లడంతో జిల్లా యంత్రాంగం డిప్యూటీ తహసీల్దార్ పోస్ట్ ఖాళీని భర్తీ చేయకపోవడంతో వివిధ ధ్రువపత్రాల జారీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇటీవలే ప్రారంభించిన రాజీవ్ యువ వికాస్ కొత్త పథకాన్నికి ఆదాయ, కుల వివిధ ధ్రువ పత్రాలకు కార్యాలయానికి పెద్ద ఎత్తున దరఖాస్తులు చేసుకుంటున్నారని, దీంతో డిప్యూటీ తహసీల్దార్ విధులు మొత్తం తహసీల్దార్‌పైనే ఉందని అటు క్షేత్రస్థాయి పర్యవేక్షణ, ధరణి రిజిస్ట్రేషన్‌తోపాటు వివిధ భూ సమస్యలు లేకపోలేదు. అదనంగా డిప్యూటీ తహసీల్దార్ లేకపోవడంతో మొత్తం పనిభారం తహసీల్దార్‌పైనే ఉందని దీంతో వివిధ పత్రాల జారీలో జాప్యం జరుగుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. వెంటనే డిప్యూటీ తహసీల్దార్‌ను నియమించి ప్రజలకు సకాలంలో వివిధ ధ్రువపత్రాలను జారీ చేయాలని కోరుతున్నారు.

# రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి నారాయణపేటను రోడ్డు ప్రమాద రహిత జిల్లాగా మార్చాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్‌లో జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గత జనవరి 7న జరిగిన రోడ్ సేఫ్టీ సమావేశంలో చర్చించిన అంశాలు, చేపట్టిన పనులపై శాఖల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చిత్త శుద్ధితో కృషి చేయాలన్నారు. శాఖల వారీగా యాక్షన్ ప్లాన్‌తో సమావేశానికి రావాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖా పరంగా రోడ్డు భద్రత పై జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల వారీగా చేపట్టిన కార్యక్ర మాలను వివరించారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ పాయిం ట్లలో మాగనూరు మండలం గుడే బల్లూరు, మక్తల్ పట్ట ణం, మరికల్ మండలంలో పెద్దచింతకుంట వద్ద భారీ కేడ్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కోస్గి మండలంలోని నాచారం వద్ద ఇంకా రహదారి పనులు జరుగుతున్నాయని చెప్పారు. ప్రధాన రహదారుల పక్కనే ఉన్న పాఠశాలలు, కళాశాలల వద్ద కూడా బారీకేడ్స్ ఏర్పాటు చేశామన్నారు. అలాంటి పాఠశాలలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే అక్కడ కూడా బారీకేడ్స్ ఏర్పాటు చేస్తామన్నారు. జిల్లాలో 2021 నుంచి 2025 వరకు మొత్తం 688 రోడ్డు ప్రమాదాలు జరిగితే వాటిలో 404 మంది మృతి చెందారని, మిగతా వారికి గాయాలయ్యాయని ఎస్పీ వెల్లడించారు. ఆయా ప్రమాదాలు ఎక్కువగా డ్రైవర్లు మద్యం తాగి నడపటం వల్ల, డ్రైవర్ల అజాగ్రత్త వల్లె జరిగాయని, ఆ ప్రమాదాలు ఎక్కువగా సాయంత్రం నుంచి రాత్రి వేళ అది కూడా జాతీయ రహ దారుల పైనే జరిగాయని తెలిపారు. చాలా ప్రాంతాలలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పోలీ సులకు సమాచారం అందటం లేదని, ప్రమాదం జరిగిన మూడు రోజులకు వచ్చి పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేస్తు న్నారని, రోడ్డు ప్రమాదాలు జరిగితే క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినప్పుడు ఆయా అస్పతుల నుంచి సమీప పోలీసు స్టేషన్లకు సమాచారం అందించే విధంగా వైద్యశాఖ అధికారులు చొరవ చూపాలన్నారు. తమ శాఖ పరంగా నిరంతరం డ్రంకెన్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, రోడ్ సేఫ్టీ ఎన్ ఫోర్స్ మెంట్ బృందాల నిరంతర పర్యవేక్షణ కొనసా గుతోందన్నారు. జిల్లాలో నమోదైన డ్రంకెన్ డ్రైవ్ కేసుల వివరాలను ఎస్పీ వివరించారు. అంతకుముందు జాతీయ రహదారి ఏఈఈ శాలిని మాట్లాడుతూ మక్తల్ పరిధిలోని బ్లాక్ స్పాట్స్ బొందల కుంట, దండు, నల్ల జానమ్మ మక్తల్ - నారాయణ పేట క్రాస్ రోడ్ వద్ద సైన్ బోర్డులు, రబ్బల్ స్ట్రిప్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మక్తల్ సీఐ రామ్‌లాల్ మాట్లాడుతూ చందాపూర్, కృష్ణ వరకు సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. ధన్వాడ - కొండాపూర్ మార్గ మధ్యలోనూ సైన్ బోర్డ్‌లు మరికల్ సీఐ కోరారు. అప్రోచ్ రోడ్లను కూడా కవర్ చేయాలని డీఎస్పీ నల్లపు లింగయ్య సూచించారు. గత సమావేశంలో నిర్ణయించినట్లు మక్తల్‌లో ఆర్టీసీ డ్రైవర్లకు ఉచితంగా కంటి పరీక్షలు చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.సౌభాగ్య లక్ష్మి తెలిపారు. అయితే రోడ్ సేఫ్టీ మీటింగ్‌లో చర్చించిన అంశాలను నమోదు చేసుకుని శాఖల వారీగా అధికారులు చేయాల్సిన, చేస్తామన్న పనులను వారికి మధ్యలో గుర్తు చేయాలని కలెక్టర్ ఆర్ అండ్ బీ డీఈ రాములుకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ కలెక్టర్ బేన్ షాలెమ్, ఆర్డీవో మేఘా గాంధీ, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, పీఆర్ఈఈ హిర్యానాయక్, డీ ఎస్ పీ వో సుధాకర్ రెడ్డి, సీఐ లు శివ శంకర్, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యాన్ని సేకరించాలి

- కలెక్టర్ సిక్తా పట్నాయక్




నవతెలంగాణ - నారాయణపేట

2024 -25 రబీకు గాను ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు.. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్ లో వరి కొనుగోలు - కేంద్రాల ఏర్పాట్లపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సారి రబీ సీజన్‌కు గాను జిల్లాలో వరి సాగు అం చనా, దిగుబడి గురించి అధికారులను అడిగి తెలుసు కున్నారు. జిల్లాలో ఎన్ని వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారని, ఈ సారి సన్న రకం వరి ధాన్యానికి ప్రభుత్వం అద నంగా రూ.500 బోనస్ పెంచిందని కలెక్టర్ తెలి పారు. ఈ సారి బోనస్ వస్తుండటంతో కొనుగోళ్లు పెరిగే అవకాశం ఉంటుందని, ఎంతో పారద ర్శకంగా, నిబంధనల ప్రకారం సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సి ఉంటుందని సూచించారు. ఈ జిల్లాలో రబీ సీజన్ కు 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ఉండవచ్చని వ్యవసాయ అధికారులు అంచనా వేసినట్లు జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలెమ్ కలెక్టర్‌కు తెలిపారు. ఏప్రిల్ రెండో వారంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పా టు చేయాల్సి ఉంటుందని, ఐకేపీ, సింగిల్ విండో, మెప్మా ద్వారా జిల్లాలో దాదాపు102 వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఆయా కేంద్రాల ద్వారా లక్షన్నర మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసే అవకాశం ఉందని అదనపు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలను అనుకూలమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని, ధాన్యం సేకరణకు అవసరమైన తేమ శాతం కొలిచే యంత్రాలు, టార్పాలిన్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచుకోవాలని, ఇంకా అవసరమైన వాటికోసం ఇండెంట్లు పెట్టి తెప్పించుకోవాలని సూచించారు. కాంటాలు, టార్పాలిన్ల కు సంబంధించి మార్కెటింగ్ శాఖ అధికారులు ఇచ్చిన నివేదికలు తప్పుగా ఉన్నాయని, వాటిని వెంటనే సరిచేసి పూర్తిస్థాయి నివేదికలు ఇవ్వాలని డీఎంఓను ఆదేశించారు. దాదాపు 102 కొనుగోలు కేంద్రాలకు 3 వేల టార్పాలిన్లు అవసరం అవుతాయని కలెక్టర్ చెప్పారు. కేంద్రాలలో సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేసే సమయంలో నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని, సన్న రకం కు బదులు దొడ్డు రకం కొనుగోలు చేసినట్లు తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అవసరమైతే వరి కొనుగోలు కేంద్రాలలో సీసీ కెమె రాలను ఏర్పా టు చేస్తే బాగుంటుందని అభిప్రా యపడ్డారు.

జిల్లా లో ప్రధానంగా ఐదు రకాల సన్న రకం వడ్ల సాగు ఉందని, అందులో మరీ ముఖ్యంగా బీ.పీ.టీ, ఆర్.ఎన్.ఆర్ సన్న రకం ధాన్యమే అధికంగా కేంద్రా లకు వస్తాయని అధికారులు కలెక్టర్‌కు తెలిపారు. ఈ సమీక్షలో ఆర్డీఓ రామ చంద్ర నాయక్, డీఆర్డీఓ మొగులప్ప, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జాన్ సుధాకర్, సివిల్ సప్లై జిల్లా మేనేజర్ సైదులు, జిల్లా సివిల్ సప్లై బాల్ రాజ్, ఆర్డీవో మేఘా గాంధీ, డీఎంఓ బాల మణి, అడిషనల్ డీఆర్డీఓ అంజయ్య, సింగిల్ విండో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేధింపులకు గురైతే..
## షీ టీమ్ పోలీసులకు సమాచారమివ్వాలి

- షీ టీం పోలీసులు బాల్‌రాజు




నవతెలంగాణ - నారాయణపేట

మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే..షీ టీమ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని షీ టీం పోలీసులు బాల్‌రాజు అన్నారు. బుధవారం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు.. జిల్లా కేంద్రం లోని కాకతీయ హై స్కూల్‌లో విద్యార్థులకు షీ టీం పోలీసులు మహిళలపై జరుగుతున్న నేరాలు, ఈవ్ టీజింగ్, మహిళలపై వేధింపులు, ర్యాగింగ్, బ్లాక్ మెయిల్, సోషల్ మీడియా ద్వారా సెల్ ఫోన్‌లో బ్యాడ్ తదితర సమస్యలపై విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం పోలీసులు బాలరాజు మాట్లాడుతూ మహిళలకు విద్యార్థులకు షీ టీమ్ పోలీ సులు అండగా ఉంటారని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైన, వేధింపులకు గురైన షీ టీమ్ పోలీసులను నేరుగా సంప్రదించవచ్చు, లేదంటే షీ టీం నం. 8712670398కు కాల్ చేసి సమస్యని చెప్పవచ్చునని, దరఖాస్తు ఇచ్చిన వారి వివ రాలు పూర్తిగా గోప్యంగ ఉంచడం షీ టీం ప్రధాన ఉద్దేశం అని అన్నారు. ఏహెచ్‌టీయూ మానవఅక్రమ రవాణా జరగకుండా నివారించుటకు పనిచేస్తుం దన్నారు. మానవ అక్రమ రవాణా చేసి అవయవాలు అమ్మడం, వెట్టిచాకిరీ చేయించడం, వ్యభిచారం, బాల్య వివాహాలు చేయించడం జరుగుతుందని, ఇలాంటివి జరగకుండా ఏహెచ్‌టీయూ పనిచేస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో భరోసా సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒంటరి మహిళలకు, వేధింపులకు గురైన వారికి, చైల్డ్ మ్యారేజెస్ సంబంధించిన మహి ళలకు విద్యార్థులకు భరోసా సెంటర్లో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని, బాధిత మహిళలు భరోసా సెంటర్‌ను సద్విని యోగం చేసుకోవాలని సూచించారు. అమ్మాయిలకు, ఆడవారికి ఏ ఇబ్బంది ఎదురైన నిర్భయంగా షీ టీమ్ ని సంప్రదించవచ్చునని షీ టీమ్ పోలీసులు కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, చెన్నయ్య, జ్యోతి, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# అందరికీ సమాన హక్కులు

- డిఫెన్స్ కౌన్సిల్ సీనియర్ అడ్వకేట్ కాళప్ప




నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం క్యాతన్ పల్లి, బాపన్‌పల్లి గ్రామలలో బుధవారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ విజ్ఞాన సదస్సులో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మి పతి గౌడ్ రైతు చట్టాలు, సమాజంలోని బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సేవలను అందించడానికి చట్టపరమైన హక్కులను నిర్వహించడానికి1987చట్టపరమైన సేవల అధికార చట్టం ప్రకారం జాతీయ న్యాయ సేవల అథారిటీ (ఎన్ఏఎల్ఎస్ఏ) ఏర్పాటు చేయబడిందని, న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఫెన్స్ కౌన్సిల్ సీనియర్ అడ్వకేట్ కాళప్ప మాట్లాడుతూ న్యాయ వ్యవస్థలో రాజ్యాంగం ప్రకారం అందరికి సమాన హక్కులు కల్పించినట్లు తెలిపారు. ప్రజలు వాటిపై అవగాహన కలిగి ఉన్నప్పుడే తమ హక్కులను నిర్భయంగా పొందు తారన్నారు. ప్రజలంతా సమానమే ఉన్నవాళ్లు, లేనివాళ్ల అని తేడా లేదు, పేదరిక నిర్మూలన, సంక్షేమ పథకాలు, సామాజిక భద్రతా ప్రజలు చైతన్యంగా ఉంటేనే అన్ని హక్కులు సాధ్య మవుతాయని అ న్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. రైతులు సమగ్ర వ్యవసాయంపై దృష్టి పెట్టాలని , చిన్న , సన్నకారు రైతులు ఎక్కువగా తెలంగాణలో పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు మేకలు, కోళ్ళ చేపలు పట్టు పురుగులు వగైరా పెంపకం చేపడితే కచ్చితంగా భూసారాన్ని కాపాడు కోగలమని అన్నారు. సమగ్ర వ్యవసాయ విధానంతో రైతులకు ఒకదానిలో నష్టపోయిన మరొక దానిలో రాబడి వచ్చి ఆర్థికంగా నిలదొక్కుకునే అవకాశం ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు , పురుగుల మందులు కొనుగోలు చేసినప్పుడు తగిన రసీదులు తీసుకున్నట్లయితే నష్టం జరిగినప్పుడు మీరు సంబంధిత కంపెనీలపై నష్టపరిహార ధావాలు వేసుకోవచ్చని తెలిపారు. జిల్లా విని యోగదారుల ఫోరంను ఆశ్రయించవచ్చని సూచి ంచారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సంస్థ ద్వారా పేదలకు ఉచిత న్యాయాన్ని ప్రజల వద్దకు పొంద వచ్చని అన్నారు. అక్షరాస్యత, చట్టప రమైన అవగాహన , ముఖ్యంగా, సమాజంలోని బలహీన వర్గాలకు హక్కులు, బాల్య వివాహాలు, బాల కార్మిక చట్టాలు, తమ పిల్లలకు చిన్న వయస్సులో పెళ్లిళ్లు చేస్తే పెద్దవారిదే తప్పుగా తల్లితండ్రుల నిర్వహణ, స్త్రీ ,పురుష ఆధిక్యత, మహిళలకు రక్షణ చట్టం ఉన్నదని , నిత్యావసర సరుకుల చట్టం ద్వారా ప్రతి వ్యక్తి తమ రసీదులను జాగ్రత్త పరచుకొని నష్టం నీకు వారిని ఎదుర్కోకుండా తమను తాము కాపాడు కోవాలని తెలిపారు. వరకట్న వేధింపులు, సఖి సెంటర్, వోల్డ్‌గే హోమ్, గవర్నమెంట్ నుంచి వచ్చే బెనిఫిట్స్ ప్రయోజనాలపై అవగాహన, లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం (పీఓసీఎస్ఓ) న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన , రేషన్ కార్డు, బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డులపై వివరించారు. న్యాయపరమైన రక్షణ, చట్టపరమైన అవగాహన, ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి న్యాయసేవా సంస్థ చట్టాలపై ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, అమలు వంటివి, న్యాయ సలహాల కోసం 15100 నెంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యను చెప్తే ఈ సంస్థలో పరిష్కారం చూపడం జరుగుతుందని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె.లక్ష్మి పతి గౌడ్, సీనియర్ అడ్వకేట్ కాలప్ప, వ్యవసాయ విస్తీర్ణ అధికారి గోపాల్, పంచాయత్ సెక్రెటరీస్ బిందు, శ్వేతా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనులు ప్రారంభం

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి



మండల పరిధిలోని నక్కలపల్లి గ్రామంలో 2024-2025 సంవత్సరం 100 రోజుల ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సెక్రెటరీ నరేష్, మాజీ ఉప సర్పంచ్ మేకల మల్లేష్‌లు బుధవారం ప్రారం భించారు. నక్కలపల్లి గ్రామంలో 2023-2024 సం. రంలో ఎస్టిమేషన్ వేసిన 100 రోజుల ఉపాధి హామీ పనులను గ్రామం సెక్రటరీ నరేష్, గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకల మల్లేష్ లు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ మాజీ ఉపసర్పంచ్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం ద్వారా మా గ్రామంలో 3 సంవత్స రాలుగా ఉపాధి హామీ పనులు జరగలేదని, గ్రామ పెద్దల సహకారంతో వారికీ అర్థమయ్యేవిధంగా వారికి వివరించి ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశాలను వివరించడం ద్వారా గ్రామం ప్రజలు దాదాపుగా 90 మంది హాజరై ఉపాధి హామీ పనులను చేశారని తెలిపారు. ఉపాధి హామీ పనులకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొత్త రవీందర్ రెడ్డి, కార్యదర్శి నరేష్, యశోద,మాజీ వార్డ్ సభ్యులు,మొట్టే కుర్మయ్య, సి శివలిల భాస్కర్,పెద్దలు, కృష్ణా రెడ్డి, దస్తగిరి, నర్సింహా, భాస్కర్ రెడ్డి వెంకటస్వామి, మోహన్, లింగస్వామి, కృష్ణయ్య, శ్రీను , ఫీల్డ్ అస్టెంట్ శంకర్, మేటి కుర్మయ్య జీపీ డ్రైవర్ తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పదంగా వృద్ధురాలు మృతి

**ఉప్పునుంతల :** ఉప్పునుంతల మండల కేంద్రానికి చెందిన వృద్ధురాలు బొల్లె శాంతమ్మ (75) అనుమానస్పందంగా మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం ఇంటి ముందు స్పృహ కోల్పోయి పడివున్న శాంతమ్మను చూసి ఇరుగు పొరుగువారు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే వారు వచ్చి చూడగా కాళ్లు, తొడలపై భాగం కాలిన గాయాలు కనిపించడంతో వెంటనే అచ్చంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. బుధవారం ఉదయం మృతురాలు కుమారులు బొల్లె వెంకటయ్య, శ్రీను తన తల్లి మృతిపై అనుమానాలు ఉన్నాయని స్థానిక పోలీసులకు సమాచారం అందించడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి అనంతరం పెద్ద కుమారుడు బొల్లె వెంకటయ్య ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ వెంకటరెడ్డి తెలిపారు.

## 29న టీడీపీ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో మార్చి 29వ తేదీన తెలుగుదేశం పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని టీడీపీ పార్లమెంట్ అడ్‌హక్ కమిటీ నియోజకవర్గ సభ్యులు, కందన్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ రాములు యాదవ్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ కార్యక్రమానికి దామరగిద్ద మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభి మానులు అధిక సంఖ్యలో హాజరై టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించాలని, అనంతరం అన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో అందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## పోలీస్‌స్టేషన్, పరీక్ష కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

అయిజ పట్టణంలోని పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలను, ఉత్తనూరు జెడ్పీహెచ్ఎస్ కేంద్రాలను ఎస్పీ టీ శ్రీనివాస రావు సోమవారం సందర్శించి పరీక్షా సరళిని పరిశీలించారు. పరీక్షలు నిర్వహిస్తున్న అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసు కున్నారు. ఎక్కడ ఎలాంటి లోపాలు ఉండకుండా పర్యవేక్షణ చేయాలని అన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశా మని, పరీక్షా సమయంలో విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా విద్యాశాఖ అధికా రులతో పోలీసు అధికారులు సమన్వయం చేసుకుంటు ఎలాంటి సమ స్యలు తలెత్త కుండా పరీక్షలు నిర్వహణ ఉండాలనీ ఆదేశించారు. పరీక్షా కేంద్రా లలోనికి సెల్‌ఫోన్లు ,ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకూడదని , దగ్గర్లో ఉన్న జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లను పరీక్ష పూర్తి అయ్యేంతవరకు మూ సి ఉంచే విధంగా సిబ్బంది పర్యవేక్షించాలని ఆదేశించారు.

**అయిజ పోలీస్ స్టేషన్ పరిశీలన..**

అయిజ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ సందర్శించి పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డ్‌లను, సిబ్బంది నిర్వహిస్తున్న విధులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ ఏ ఏ విధులు నిర్వహిస్తున్నారో అడిగి తెలుసు కున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు వచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. విధుల పట్ల సిబ్బంది అవగాహన కలిగి ఉండాలనీ, గ్రామాలలో ప్రజలతో లైసనింగ్ మెయింటేన్ చేస్తూ నేరాలకు సంబంధించిన ముందస్తు సమాచారం సేకరించాలని అన్నారు. ఫిర్యాదుదారులతో గౌరవంతో మెలుగుతూ బాధ్యతగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలనీ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్‌కు సూచిం చారు. ఎస్పీ వెంబడి డీఎస్పీ వై. మోగిలయ్య, శాంతినగర్ సీఐ టాటాబాబు ఉన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తూ నిరసన




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఐకేపీ వీఓఏల సంఘం ఈ నెల 25న కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం.. కనీస వేతనం రూ.18 వేలు, ఉద్యోగ భద్రత, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించాలని చలో హైదరాబాద్ వెళ్తున్న వీఓఏ లను ప్రభుత్వం ఎక్కడికి అక్కడ అరెస్టులు చేసి నిర్బంధించడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం గద్వాల పాత బస్టాండు వైయస్సార్ చౌక్‌లో ఐకేపీ వీఓఏల ఉద్యోగుల సంఘం సీఐటీయూ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ మాట్లాడుతూ గత కొంతకాలంగా వీఓఏలు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసన కార్యక్ర మాలు నిర్వహిస్తున్న ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో బడ్జెట్ సమా వేశాలు జరుగుతున్న సందర్భంగా చలో హైదరాబాద్ పిలుపునివ్వడం జరిగిం దని, ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోగా హక్కుల కోసం పోరాటం చేస్తున్న వారి పై నిర్బంధాలు విధించడం తగదని అన్నారు. ఇప్ప టికైనా ప్రభుత్వం ఏదైతే వీఓఏల కనీస వేతనం రూ. 18 వేలు , ప్రమాద ఆరోగ్యబీమా సౌకర్యాలు మహిళా సంఘాల నుంచి వీఓఏలకు రావాల్సిన రూ.3000లు అకౌంట్లో జమ చేయాలని, అలాగే శ్రీనిధి ఇన్సెంటివ్ డ్రెస్ అల వెన్స్ ఐడీ కార్డు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో భవిష్యత్‌లో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్య క్షులు డ్యామ్ అంజి , ఉపాధ్యక్షులు తిమ్మప్ప, శ్రీను, సత్తన్న, వెంకటేశు, భాస్కరు, తిరుమల్, కుమార్, లక్ష్మన్న, వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## 'అభ్యుదయ కవిత'పై విస్తృతోపన్యాసం



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

స్థానిక మహారాణి ఆదిలక్ష్మీదేవమ్మ ప్రభుత్వ డిగ్రీ, కళాశాలలో బుధవారం కళాశాల తెలుగు విభాగం, పీజీ సెంటర్ గద్వాల, జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక, హైదరాబాదు సంయుక్త ఆధ్వర్యంలో "అభ్యుదయ కవిత" అనే అంశంపై విస్తృతోపన్యాసం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షులు ఆచార్య చెన్నకేశవరెడ్డి వ్యవహరించగా, సభాప్రారంభకులుగా కళాశాల ప్రిన్సిపాల్ డా. షేక్ కలందర్ బాషా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా, వక్తగా ఆచార్య ఎస్వీ సత్యనారాయణ సుప్రసిద్ధ కవి, పూర్వ ఉపాధ్యక్షులు, పొట్టి శ్రీరా ములు తెలుగు విశ్వవిద్యాలయం, విశిష్ట అతిథు లుగా పీజీ సెంటర్ గద్వాల ప్రిన్సిపాల్ డా. చవ్వా వెంకటరెడ్డి, కళాశాల తెలుగు విభాగాధిపతి ఎంహెచ్ నాగభూషణంలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ అభ్యుదయ కవిత్వం ప్రజల్లో చైతన్యం తీసుకు వచ్చిందని కందుకూరి, గురజాడ, దాశరథి, గరిమెళ్ల సత్యనారాయణ, శ్రీశ్రీ తదితర కవుల రచనలు - అందులోని కవిత్వం) చెప్పడమే గాక కట్టమంచి రామలింగారెడ్డి " ముసలమ్మ మరణం " తదితర విషయాలను వెల్లడించారు. నేటి కవులు రాస్తున్న కవిత్వం వరకు తెలిపారు. ప్రాచీన కవిత్వం నుంచి భావకవిత్వం, భావకవిత్వం నుంచి అభ్యుదయ కవిత్వం వరకు 'కవిత్వం వాటి మధ్య తేడాలను వారి వారి రచనలతో విద్యార్థులకు తెలిపారు. ప్రసంగ ఆద్యంతం తనదైన శైలితో నాటకీయ ధోరణిలో చెప్పి విద్యార్థులను ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పీజీ సెంటర్ గద్వాల సహాయ ఆచార్యులు డా.మంగళగిరి శ్రీని వాసులు సంధానకర్తగా వ్యవహరించగా, కళాశాల తెలుగు అధ్యాపకులు శ్రీవెంకటేశ్వర్లు, సపారే శంకర్, రాములు, కవులు డా. అంబటి భానుప్రకాష్ . ఇగ్బాల్ భాషా, అధ్యాపకులు కృష్ణయ్య, రఫీక్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ఎండిన పంటపొలాల పరిశీలన

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జోగులాంబ గద్వాల జిల్లా కేటీదొడ్డి మండలంలోని వెంకటాపురం, కొండాపురం, ఉమ్మిత్యాల, గువ్వలదిన్నె గ్రామాలలోని పంట పొలాలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడారు. పుష్కలంగా నీళ్లు ఉన్న రైతులకు సాగునీరు ఇవ్వకపోవడంతో పచ్చని పంట పొలాలు ఎండిపోతున్నాయని ఇది అసమర్థ ప్రభుత్వ పాలన అని విమర్శించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ రైతు బంధు, బోనస్ ఇవ్వకుండా మోసం చేసింది కాంగ్రెస్. ఇప్పుడు నీళ్లున్నా ఇవ్వకపోవడంతో కండ్ల ముందే పచ్చని పంటలు ఎండిపోతు న్నాయంటూ రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. ఈ కాంగ్రెస్ రాజ్యంలో రైతులకు ఆత్మహత్యలే శరణ్యం అంటూ మాజీ మంత్రి, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ముందు రైతులు మొరపెట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కురువ పల్లయ్య, నాగర్ దొడ్డి వెంకట్రాములు, బాసు హనుమంతు నాయుడు, విష్ణు వర్ధన్ రెడ్డి, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.



## వైద్య వృత్తి ఉన్నతమైనది

- న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితాదేవి




నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

అన్ని వృత్తుల కంటే వైద్య వృత్తి ఉన్నతమైనదని న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంట కవితా దేవి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని గవర్నమెంట్ వైద్య కళాశాలలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి పాల్గొని మాట్లాడారు. వైద్య విద్యార్థులను ఉద్దేశించి వైద్య వృత్తి అన్ని వృత్తుల కన్నా ఉన్నతమైన వృత్తి అని తెలిపారు. వైద్య విద్యార్థులు చెడు అలవాట్లకు, డ్రగ్స్ కు బానిస కాకుండా క్రమశిక్షణ కలిగి ఉండాలని అన్నారు. వైద్య విద్యార్థులు తమ లక్ష్యం సాధించుకునే దిశగా కష్టపడి చదవాలన్నారు. వైద్య విద్యార్థులు ఓర్పు, సహనం అలవర్చుకొని పేషంట్ల యెడల ప్రేమతో నడుచుకోవాలని, మదర్ థెరిస్సాను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. వైద్య విద్యార్థులు సేవా దృక్పథం కల్గి జీవించాలని, కష్టపడి చదివి, తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు.

# ఉపాధి పనుల్లో వేగం పెంచండి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఉపాధి హామీ పనులను వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు అధికారులను ఆదేశించారు. బుధవారం గద్వాల మండలం చెనుగోనిపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పనులను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టిన కార్యకలాపాలను పరిశీలించి, పనుల పురోగతిపై కీలక సూచనలు అందించారు. అనంతరం గ్రామంలోని కోళ్ల షెడ్, పశువుల షెడ్, పరిశీలించి, నేమ్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. కోళ్ల షెడ్, పశువుల షెడ్ వంటి ప్రాజెక్టులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు మేలుకలిగించే విధంగా రూపొందించాలనీ, రైతులకు, కూలీలకు దీని ద్వారా మరింత ఆదాయం పెరుగుతుందని తెలిపారు. తదుపరి గోనుపాడు గ్రామాన్ని సందర్శించి, అక్కడ చేపట్టిన ల్యాండ్ డెవలప్మెంట్ పనులను పరిశీలించి, కూలీలతో మాట్లాడి వారి పనిపద్ధతులు, వేతన చెల్లింపులపై తెలుసుకున్నారు. పనులు లక్ష్యానికి అనుగుణంగా పనులను పూర్తి చేయాలని, మస్టర్ జనరేషన్ కచ్చితంగా పాటించాలని ఏపీవో కు ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని అధికా రులను ఆదే శించారు. కూలీలకు వేసవి కాలం నేపథ్యంలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందిం చడంతో పాటు కనీస వసతులు కల్పిం చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు. డంపింగ్ యార్డును పరిశీలించి, తడి,పొడి చెత్త వ్యర్థాలను వేర్వేరుగా విభజించి శాస్త్రీ యంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## మాంటిస్సోరిలో ప్రతిరూప రాజ్యాంగ సభ



నవతెలంగాణ - అలంపూర్

అలంపూర్ మాంటిస్సోరి పాఠశాలలో ప్రతి రూప రాజ్యాంగ సభ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాంశాల ప్రధానోపాధ్యాయురాలు పీ. నాగలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. తొమ్మిదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులు భారత రాజ్యాంగ నిర్మాణం, పార్లమెంటరీ వ్యవస్థ, ప్రజాస్వామ్య సూత్రాల పై అవగాహన కల్పించారు. విద్యార్థులు భారత రాజ్యాంగ రూపకర్తల పాత్రలను పోషిస్తూ, ఒక దేశం లేదా రాష్ట్రం కోసం రాజ్యాంగాన్ని ఎలా రూపొందించాలి, దానిని ఎలా సవరించాలి, ప్రజాస్వామ్య వ్యవస్థ ఎలా పనిచేస్తుందనే విషయాలను లోతుగా అధ్య యనం చేశారు. డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, జవహర్ లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, సరోజినీ నాయుడు, కె. ఎం. మున్షీ వంటి మహనీయుల పాత్రలను విద్యార్థులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. యస్. వి. రవి ప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రదర్శించిన ఈ కార్యక్రమం ప్రజాస్వామ్య విధానాన్ని అర్థం చేసుకోవడానికి, నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి, రాజ్యాంగ నిర్మాణం, చట్ట వ్యవస్థపై అవగాహన పెంచుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. భారత రాజ్యాంగ విలువలు, నియమ నిబంధనలు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండటం ద్వారా దేశభక్తి, జాతీయ సమైక్యత భావం విద్యార్థుల్లో పెంపొందుతుందన్నారు. ఈ ప్రతిరూప రాజ్యాంగ సభను విజయవంతంగా నిర్వహించిన సాంఘిక శాస్త్ర విభాగ ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల హుండీ లెక్కింపు

- ఆలయానికి సమకూరిన రూ. 72 లక్షల 95 వేలు



నవతెలంగాణ- అలంపూర్

జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయం వద్ద బుధవారం హుండీ లెక్కింపు నిర్వహించారు. 106 రోజులకు సంబంధించిన హుండీ లెక్కింపు నందు జోగులాంబ అమ్మవారి హుండీ ద్వారా 60 లక్షల 76 వేల 562 రూపాయలు, బాల బ్రహ్మేశ్వర స్వామీ హుండీ రూ. 11 లక్షల 79 వేల 888 లు, అన్నదాన సత్రం హుండీ ద్వారా రూ. 38 వేల 889లు,మొత్తం కలిపి రూ.72 లక్షల 95 వేల 339ల ఆదాయం ఆలయానికి సమకూరినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు. విదేశీ కరెన్సీ యూఎస్ డాలర్స్ 14, మలేషియా రింకిట్ 7, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఉమెన్ రైల్ 1, వచ్చిందని, మిశ్రమ బంగారు 56 గ్రాములు, మిశ్రమ వెండి 222 గ్రాములు వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం దేవదయ శాఖ మహబూబ్‌నగర్ సహాయ కమీషనర్ మధనేశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి పురేందర్ కుమార్, ఛైర్మెన్ బి.నాగేశ్వర్ రెడ్డి, ధర్మకర్తలు జి. వెంకటేశ్వర్లు, ఆలయ అర్చకులు, సిబ్బంది, యాత్రికులు, గద్వాల్, వనపర్తి, కొత్తకోట, కర్నూలుకు చెందిన పలు సేవా సంస్థల వారు పాల్గొన్నట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి పురేందర్ కుమార్ తెలిపారు.



## బెట్టింగ్ యాప్‌లకు దూరంగా ఉండండి : ఎస్ఐ



నవతెలంగాణ - గట్టు

బెట్టింగ్ యాప్‌లకు ప్రజలు దూరంగా ఉండాలని ఎస్ఐ కేటీ మల్లేష్ సూచించారు. బుధవారం మండలకేంద్రంలోని సైబర్ క్రైమ్ అవేర్నెస్ బెట్టింగ్ యాప్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గట్టు ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా సరే సైబర్ క్రైమ్ కి బాధితులు కాకూడదు గుర్తు తెలియని వ్యక్తులతో ఎలాంటి ఓటీపీలు షేర్ చేయరాదని, నీలిరంగు లిం కులను క్లిక్ చేయరాదని, అలాగేచాలామంది యువత బెట్టింగ్ యాప్‌లకు అలవాటు పడి అధిక మొత్తంలో అప్పులు చేసి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. మండలంలో ఎవరైనా ఇలాంటి బెట్టింగ్ యాప్‌లలో బెట్టింగ్ కాసి చిన్నతనంలో జీవితాన్ని బలిచేసుకొని మీ కుటుంబం మిమ్మల్ని నమ్ముకున్న వారికి జీవితాంతం శోకం కల్పించరాదన్నారు. ఎవరైనా మిమ్మల్ని బెట్టింగ్ యాప్‌లో బెట్టింగ్ చేయమని ప్రోత్స హించిన మీతో బలవంతం చేసి బెట్టింగ్ యాప్లలో బెట్టింగ్ చేయించినా.. ఎవరైనా సైబర్ క్రైమ్ కు గురైనా.. గట్టు పోలీస్ స్టేషన్‌కు తెలుపాలని కోరారు. సైబర్ క్రైమ్ ట్రోల్ నెంబర్ 1930.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అయ్యన్న, కానిస్టేబుల్ భీమేష్, ఉమెన్ కానిస్టేబుల్ హసీనా , పోలీస్ సిబ్బంది , ఆరగిద్ద మాజీ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, ఎల్లందొడ్డి మాజీ సర్పంచ్ గోవిందు, బోయలగూడెం, మా చర్ల, మిట్టదొడ్డితో పాటు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీహెచ్‌సీని పరిశీలించిన జిల్లా సూపరింటెండెంట్ రమేష్ చంద్ర



నవతెలంగాణ - గట్టు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జోగులాంబ గద్వాల జిల్లా సూపరింటెండెంట్ రమేష్ చంద్ర బుధవారం పరిశీలించారు. గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గట్టు మండలంలోని రోగులతో పాటు డెలివరీలు ఎక్కువ కావడంతో ఆరు పడకల ఆసుపత్రిని 30 పడకల ఆసుపత్రికి ఏర్పాటు చేయాలని ఉద్దేశంతో ఆరోగ్య శాఖకు నివేదిక పంపించారు. దీంతో ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు.. గట్టులోని ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జోగులాంబ గద్వాల జిల్లా సూపర్డెంట్ రమేష్ చంద్ర ప్రభుత్వ ఆస్పత్రిని పరిశీలించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో ఎన్ని గదులు ఉన్నాయి.. ఎన్ని పడకలు ఉన్నాయి. ప్రహరీ ఎంత ఉందని దానిపై ఆరా తీశారు. అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఏమైనా ప్రభుత్వ ఆసుపత్రులు ఎంత దూరంగా ఉన్నాయని తెలుసుకోవాలని కావాల్సిన సదుపాయాలకు ఆయన పరిశీలి స్తున్నట్లు తెలిపారు. ఆయనతో పాటు మెడికల్ ఆఫీసర్ సీ. కె రమేష్ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాల్లో.. మెరిసిన విశిష్ట,నోబుల్ పాఠశాలల విద్యార్థులు







జోగులాంబ గద్వాల

2025 - 26 సంవత్సరానికి నవోదయ ప్రవేశ పరీక్ష ఫలితాలలో గద్వాల పట్టణం విశిష్ట, నోబుల్ పాఠశాలలకు చెందిన బీ. సాత్విక రెడ్డి, ఎం క్రిస్టినా, ఎం.ఎక్స్ వేర్, బీ. వరుణ్ నాయుడు, వీ. ప్రవీణ లు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి నవోదయ పాఠశాలలో 6వ తరగతిలో ప్రవేశం పొందారు. ఇంతటి విజయాన్ని సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయలక్ష్మీ, ఏవో జయ, శ్రీదేవి, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## చౌకధర దూకాణాల డీలర్లు .. నిబంధనలు పాటించాలి : తహసీల్దార్



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

ఉగాది నుంచి రాష్ట్ర ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తుందని ఈ విషయంలో రేషన్ షాప్ యజమానులు నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక తహసీల్దార్ జీ.కే మోహన్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో మండల రేషన్ షాప్ డీలర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ షాప్ డీలర్లు అందరూ కీ రిజిస్టర్లోని ప్రకారం లబ్ధిదారులకు సకాలంలో సన్న బియ్యాన్ని పంపిణీ చేయాలని, తూకాలలో అవగాహతవకలు జరుగరాదని, ఈ నెల చివరి రోజున దొడ్డు బియ్యం స్టాకును బ్యాలెన్స్‌ను జిల్లా అధికారులకు అందజేయాలని, కొత్తగా వచ్చిన రేషన్ కార్డుల వివరాల ప్రతి డీలర్ తయారు చేసుకొని కార్యాలయంలో అందజేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రమేష్‌నాయక్, ఆర్ఐ శివకుమార్ , మండల డీలర్లు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా 'పది' పరీక్షలు

**చారకొండ :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షలు బుధవారం నాలుగవ రోజు ప్రశాంతంగా జరిగాయని ఎంఈఓ ఝాన్సీ రాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలకు 100శాతం విద్యార్థులు హాజరయ్యారు. పరీక్ష కేంద్రం వద్ద ఇన్విజిలేటర్స్ విద్యార్థుల హాల్ టికెట్లు పరిశీలించి, విద్యార్థులను తనిఖీ చేసి పరీక్ష హాల్లోకి పంపించారు. ఎస్సై ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ సిబ్బంది నిఘా పర్యవేక్షణలో ఉన్నారు.